
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 29 నవంబర్ 2025 16 పేజీలు



## నామినేషన్ ప్రక్రియ సజావుగాకొనసాగాలి



16లో

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



# ఇసుక తోడేళ్లు!

## జిల్లా కేంద్రంలో దర్జాగా ఇసుక దందా..!

2లో

### చిట్యాల (కాల్వపల్లి) నుండి భూపాలపల్లికి జోరుగా రవాణా..

### మానేరు ఇసుకను టార్గెట్ చేసి మటుమాయం చేస్తున్న వైనం

- హద్దులు దాటి అర్ధరాత్రి ట్రాక్టర్‌లలో అక్రమ రవాణా..
- పట్టపగలే యధేచ్ఛగా లారీలలో లోడింగ్...
- జిల్లాకేంద్రంలోని ఓపెన్ ప్లేస్‌లే అక్రమార్కులకు అడ్డా..
- స్థానిక కాంట్రాక్టర్‌లు సైతం ఇదే ఇసుక వాడకం..!
- నియంత్రించలేని స్థితిలో ఉన్న అధికారులు, సిబ్బంది..
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న సంబంధిత అధికార యంత్రాంగం

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దర్జాగా ఇసుక అక్రమ రవాణా గత కొన్నాళ్ల నుండి కొనసాగుతుంది. భూపాలపల్లి నియోజకరవర్గం పరిధిలోని చిట్యాల మండలంలోని కాల్వపల్లి నుండి ఇసుక అక్రమార్కులు దర్జాగా అర్ధరాత్రి వేళల్లో ట్రాక్టర్‌ల ద్వారా రయ్ రయ్ మంటూ భారీ శబ్దాలు చేస్తూ ఇసుక రవాణా చేయడం గమనార్హం. ఇట్టి అక్రమ ఇసుకను బాంబులగడ్డ, బిట్స్ స్కూల్ సమీపంతో పాటు ఓపెన్ ప్లేస్‌లలో డంపింగ్ నిర్వహిస్తూ పట్టపగలు మాత్రం కాళేశ్వరం వైపు నుండి వచ్చే లారీలతో పాటు ఇక్కడి లారీని జోడించి డంపింగ్ చేసిన ఇసుకను లారీలో లోడింగ్ చేసి సరఫరా చేస్తున్నారు.

# మహా జాతరకు 60 రోజులే..

## మేడారంలో మంత్రి పొంగులేటి ఆకస్మిక పర్యటన..

- డిసెంబర్ 4 వరకు అమ్మవార్ల గద్దెల ప్రతిష్ఠ పనులను పూర్తి చేయాలని ఆదేశాలు...
- రోడ్ల విస్తరణ నాణ్యతతో చేపట్టాలని ఆదేశాలు
- అలసత్వం వహిస్తే వేటు తప్పదని హెచ్చరిక



2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మేడారం సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహణకు ఇంకా 60 రోజులే సమయం ఉంది. జాతర అభివృద్ధికి సంబంధించిన పలు శాఖలకు సంబంధించిన పనులు నాణ్యత లేకుండా నత్తనడక నడుస్తున్నాయని జోరుగా ప్రచారంలో ఉంది. ఈ క్రమంలో శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ లతో కలిసి మంత్రి పొంగులేటి శుక్రవారం మేడారంలో పర్యటించి జాతర పనులను పరిశీలించారు.



## ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారిపై

# కేసులు నమోదు చేయాలి..

- డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాలు..
- ఆదివాసీ మహిళల పైన హత్యా యత్నానికి పాల్పడ్డ గిరిజనేతరుల పైన కేసులు పెట్టాలి..
- ఆదివాసీలపై దాడులకు పాల్పడుతూ ఉంటే మౌనం వహిస్తున్న అధికారులు..
- చట్ట బద్ధమైన హక్కును కాలరాస్తే ఉపేక్షించేది లేదు..
- గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి...
- రాజకీయ పార్టీలు ఆదివాసీల పక్షాన నిలబడాలి..

2లో

వెంకటాపురం,ప్రభాతవార్త : షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసీల పై గిరిజనేతరుల దాడులు రోజు రోజుకి పెచ్చు మీరుతున్నాయని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. అబ్బాయి గూడెం ఇసుక క్వారీ పెసా చట్ట నిబంధనలకు లోబడి జరుగుతూ ఉంటే స్థానిక గిరిజనేతరులు ఉద్దేశ పూర్వకంగా పనులకు అడ్డుపడుతూ అడిగిన ఆదివాసీ మహిళల పైన గత వారం రోజులుగా విచక్షణ రహితంగా దాడులు చేస్తూ ఉంటే వారి పై చర్యలు కరువయ్యాయని మండిపడ్డారు.

# ఇసుక తోడేళ్లు

జిల్లా కేంద్రంలో దర్జాగా ఇసుక దందా..!

-చిట్యాల(కాల్వపల్లి) నుండి భూపాలపల్లికి జోరుగా రవాణా..

-మానేరు ఇసుకను టార్గెట్ చేసి మటుమాయం చేస్తున్న వైనం

-హద్దులు దాటి అర్ధరాత్రి ట్రాక్టర్లలో అక్రమ రవాణా..

-పట్టపగలే యధేచ్ఛగా లారీలలో లోడింగ్...

-జిల్లాకేంద్రంలోని ఓపెన్ ప్లేస్‌లే అక్రమార్కులకు అడ్డా..

-స్థానిక కాంట్రాక్టర్‌లు సైతం ఇదే ఇసుక వాడకం..!

-నియంత్రించలేని స్థితిలో ఉన్న అధికారులు, సిబ్బంది..

-ప్రేక్షక పాత్ర వహిస్తున్న సంబంధిత అధికార యంత్రాంగం



**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దర్జాగా ఇసుక అక్రమ రవాణా గత కొన్నాళ్ల నుండి కొనసాగుతుంది. భూపాలపల్లి నియోజకరవర్గం పరిధిలోని చిట్యాల మండలంలోని కాల్వపల్లి నుండి ఇసుక అక్రమార్కులు దర్జాగా అర్ధరాత్రి వేళల్లో ట్రాక్టర్‌ల ద్వారా రయ్ రయ్ మంటూ భారీ శబ్దాలు చేస్తూ ఇసుక రవాణా చేయడం గమనార్హం. ఇట్టి అక్రమ ఇసుకను బాంబులగడ్డ, బిట్స్ స్కూల్ సమీపంతో పాటు ఓపెన్ ప్లేస్‌లలో డంపింగ్ నిర్వహిస్తూ పట్టపగలు మాత్రం కాళేశ్వరం వైపు నుండి వచ్చే లారీలతో పాటు ఇక్కడి లారీని జోడించి డంపింగ్ చేసిన ఇసుకను లారీలో లోడింగ్ చేసి సరఫరా చేస్తున్నారు. దీంతో రోజుకు లక్షల రూపాయల సోమ్ము అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుంది. ఈ దంతా ఇంత బాహటంగా నడిచిన అధికారులు మాత్రం చోద్యం చూడడం పట్ల పలువురు పలు రకాలుగా అర్ధం చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఖజానకు ఇంత పెద్ద ఎత్తున అక్రమార్కులు గండికొడుతున్నా కానీ నియంత్రించలేని స్థితిలో అధికారులు ఉండడం గమనార్హం. స్థానిక కాంట్రాక్టర్‌లు నిబంధనలకు విరుద్ధంగా గోదావరి ఇసుకకు బదులు ఇలాంటి ఇసుకనే తక్కువ ధరలకు దిగుమతి చేసుకొని ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారు. సహజ వనరులు ఇంత పెద్ద ఎత్తున మాయమై పోతుంటే ప్రేక్షక పాత్ర వహించడంతో అమ్యమ్యాలు ముడుతున్నాయనే సందేహం జనాల్లో లేకపోలేదు. అక్రమార్కులకు సరిహద్దు గ్రామాలనే టార్గెట్‌గా పెట్టుకుంటున్నట్లు సమాచారం. ట్రాక్టర్ డ్రైవింగ్ రాష్‌గా చేస్తూ ఇసుక అక్రమార్కులు భయానక వాతావరణాన్ని గ్రామాల్లో సృష్టిస్తున్నారు. ట్రాక్టర్ ఇంజన్‌కు ఒక నెంబర్ ట్రాలీకి మరొక నెంబర్‌ను ఇలా ఇష్టం వచ్చిన రీతిలో వాహనాల నెంబర్‌లను మార్చుతూ జాగ్రత్త పడుతున్నారు. కొంతమంది డ్రైవర్లు అయితే ఏకంగా మద్యం పీకల్లోతూ తాగి డ్రైవింగ్ చేస్తూ భారీ శబ్దాలతో గ్రామాల్లోని ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. అంతేగాకుండా ట్రాక్టర్ డ్రైవింగ్‌ను మైనర్లు చేస్తూ అతి వేగంతో నడుపుతున్నారు. ట్రాక్టర్ డ్రైవింగ్ చేసే వారిలో చాలా మందికి లైసెన్స్‌లు కలిగి లేరని సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణ చేయడమే కాకుండా ట్రాక్టర్ డ్రైవర్‌లకు, వాహనాలకు కూడా సంబంధిత లైసెన్స్‌లు లేవని తెలుస్తోంది. మరో వైపు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో ఇసుకకు అత్యంత డిమాండ్ రెట్టింపు అయ్యింది. ఇదే ఆసరాగా చేసుకుని జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జోరందుకుంది. దీంతో కొంతమంది అనుమతుల ముసుగులో ఇసుకను పక్కదారి పట్టిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ట్రాక్టరు ఇసుకను గ్రామాల దూరాన్ని బట్టి ధరలు నిర్ణయించి అమ్ముకుంటూ సోమ్ము చేసుకుంటున్నారు. దీనికి తోడు ఇసుక స్మగింగ్‌లో రాజకీయ అండదండలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు చేసేదేమి లేక నిమ్మకుండి పోతున్నట్లు మరికొందరూ చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా కానీ అధికారులు మాత్రం రాజకీయ ప్రలోభాలకు లొంగి ఉద్యోగం చేయడం పట్ల ప్రజలు జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. ఇక సామాన్యులకు వారు ఎలా న్యాయం చేస్తారని పలువురి మదిలో ఇప్పటికే నాటుక పోయింది. ఏది ఏమైనా కానీ ఇసుక నియంత్రణకు అడ్డుకట్ట వేస్తే సహజవనరుల దోపిడికి గురికాకుండా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా పోలీస్ బాస్ ఇలాంటి స్మగ్లింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి గట్టి చర్యలు చేపడితే సహజవనరుల దోపిడికి అడ్డుకట్ట పడుతుందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



# మహా జాతరకు 60 రోజులే..

మేడారంలో మంత్రి పొంగులేటి ఆకస్మిక పర్యటన.

డిసెంబర్ 4 వరకు అమ్మవార్ల గద్దెల ప్రతిష్ట పనులను పూర్తి చేయాల్సిందేనని ఆదేశాలు... డిసెంబర్ 30వరకు దేవస్థాన నిర్మాణ పనులు పూర్తి చేయాలని డెడ్ లైన్.

రోడ్ల విస్తరణ నాణ్యతతో చేపట్టాలని ఆదేశాలు.

అలసత్వం వహిస్తే వేటు తప్పదని హెచ్చరిక.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మేడారం సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహణకు ఇంకా 60 రోజులే సమయం ఉంది. జాతర అభివృద్ధికి సంబంధించిన పలు శాఖలకు సంబంధించిన పనులు నాణ్యత లేకుండా నత్తనడక నడుస్తున్నాయని జోరుగా ప్రచారంలో ఉంది. ఈ క్రమంలో శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ లతో కలిసి మంత్రి పొంగులేటి శుక్రవారం మేడారంలో పర్యటించి జాతర పనులను పరిశీలించారు. నిర్దేశించిన గడువులోగా మేడారం జాతర ఆధునికీకరణ, అభివృద్ధి పనులు పూర్తి కావలసిందేనని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. జాతర ప్రాంగణంలో అధునాతనంగా చేపట్టిన అభివృద్ధి పనులు పురోగతిని ఆయన అడుగడుగునా పరిశీలించారు. డిసెంబర్ 4వ తేదీన అమ్మవార్ల గద్దెల ప్రతిష్టకు సంబంధించిన అన్ని పనులను ఆయా తేదీలోగా పూర్తి చేయాల్సిందేనని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతర పనులను పర్యవేక్షిస్తున్న వివిధ విభాగాల అధికారులకు, కాంట్రాక్టర్లకు మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రోడ్ల విస్తరణ, దేవస్థానానికి సంబంధించిన మొత్తం పనులను డిసెంబర్ 30వ తేదీలోగా ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలన్నారు. కోటి మందికిపైగా భక్తులు సందర్శించే మేడారం మహా జాతర కి 60 రోజులే సమయం ఉందని, జాతర అభివృద్ధి పనుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మేడారం ఆలయ ప్రాంగణంలో చేపట్టిన ఆధునికీకరణ, అభివృద్ధి పనులను జాతర ప్రారంభానికి ముందే పూర్తి చేసి, సర్వాంగ సుందరంగా సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణాన్ని ముస్తాబు చేయాల్సిందేనని మంత్రి పొంగులేటి అన్నారు. అదేవిధంగా రహదారుల నిర్మాణం, వాచ్ టవర్ల పనులను కూడా పూర్తి చేయాలన్నారు. బస్టాండ్ పనులను, జంపన్నవాగు వద్ద స్నానఘట్టాలను కూడా మంత్రి పొంగులేటి పరిశీలించారు. తన పర్యటన సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి కొండా సురేఖలు సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు.





## ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి..

**వెంకటాపురం,ప్రభాతవార్త :** షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసీల పై గిరిజనేతరుల దాడులు రోజు రోజు కి పెచ్చు మీరుతున్నాయని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. అబ్బాయి గూడెం ఇసుక క్వారీ పెసా చట్ట నిబంధనలకు లోబడి జరుగుతూ ఉంటే స్థానిక గిరిజనేతరులు ఉద్దేశపూర్వకంగా పనులకు అడ్డుపడుతూ అడిగిన ఆదివాసీ మహిళల పైన గత వారం రోజులుగా విచక్షణ రహితంగా దాడులు చేస్తూ ఉంటే వారి పై చర్యలు కరువయ్యాయని మండిపడ్డారు. శుక్రవారం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాడికి గురైన ఆదివాసీ మహిళలు కొర్స జ్యోతి, మునీకాంత, ముర్రం వెనకటరమణ, సున్నం కుమారి, నాగమణి లను పరామర్శించారు. అనంతరం ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి, పూనెం రాంచందర్, ఉయిక శంకర్, పర్శిక సతీష్, సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి, పూనెం ప్రతాప్ మాట్లాడుతూ పెసా చట్టం ప్రకారం 1/3 మెజారిటీ తో గ్రామసభ ఆమోదం పొంది స్వయం ఉపాధి పొందు తూ ఉంటే అర్హత లేని గిరిజనేతరులు భౌతిక దాడులకు పాల్పడడం అన్యాయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్దంగా హక్కులు పంచబడ్డాయి అన్నారు. ఎవరి హక్కులు వారు అనుభవించడం న్యాయం అన్నారు. ముని కాంత అనే ఆదివాసీ మహిళను బండరాయి తో కొట్టి చంపుతా అని వెంటాడడం పైన ఆదివాసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. అన్ని రాజకీయ పార్టీలు గిరిజన చట్టాలను లెక్క చేయకుండా గిరిజనేతరుల పక్షాన ఉండి ఆదివాసీ మహిళల పైన దాడులు చేపిస్తున్నారని అన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు గిరిజనేతరులను రెచ్చగొట్టి క్వారీ నిర్వహణ పనులను జరుగకుండా అడ్డుపడాలని, అడ్డువస్తే దాడులు చేయాలనీ ప్రేరేపిస్తూ కుట్ర చేస్తున్నట్టు తెలిపారు. అబ్బాయిగూడెం క్వారీని నడవకుండా ఆపితే ఊరుకునేది లేదని ఆదివాసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. క్వారికి, సొసైటీ మహిళలకు పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు దాడులకు గురైన ఆదివాసీ మహిళలకు ఆదివాసీ చట్టాలకు అండగా ఉండాలని అన్నారు. ఎన్నికల కోడ్ ని ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారి పై కేసులు పెట్టాలని డిమాండ్ చేసారు. ఇదే అంశం పై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ని కలుస్తామని ఆదివాసీ సంఘాలు వెల్లడించాయి. ఆదివాసీ మహిళల పైన దాడులు చేసి, చట్ట బద్దంగా ఆదివాసీలకు దక్కాల్సిన హక్కులకు ఆటంకం కలిగించిన వారి మీద ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలనీ జిల్లా ఎస్పీ ని కోరినారు. నల్లకుంట పల్లి, ముర్రవానిగూడెం రెవిన్యూ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన గిరిజనేతరుల పైన క్రిమినల్ కేసులు పెట్టి, ఆ భూములను వెనక్కి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరినారు...అనంతరం వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు లకు ఘటన పై ఫిర్యాదు చేసారు. నాయకులు తాటి లక్ష్మణ్, ముర్రం రాజేష్ ముర్రవానిగూడెం ఆదివాసీలు పాల్గొన్నారు.



## గల్లా పెట్టె గరం.. గరం

మారిన రూల్స్.. నో డ్యూ సర్టిఫికెట్ల కోసం పరుగులు

**మల్యాల, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా తమ ఇంటి పన్ను చెల్లించడమే కాకుండా, ఈసారి అదనంగా చేర్చిన కొత్త నిబంధనల మేరకు, అభ్యర్థులు బ్యాంకులలో కూడా ఎటువంటి బకాయి లేనట్లు, అలాగే విద్యుత్ బిల్లులు అన్ని చెల్లింపులు జరిగినట్టుగా నో డ్యూ సర్టిఫికెట్లు కూడా జత చేయాల్సి ఉంటుందని పేర్కొనడంతో, అభ్యర్థులు ఇటు విద్యుత్ అటు బ్యాంకులు గ్రామంలో పంచాయతీ కార్యాలయం చుట్టూ పరుగులు పెడుతున్నారు, దీంతో ఆయా అభ్యర్థులు తమ బకాయిలన్నీ చెల్లించుకుంటున్నారు, దీంతో గ్రామపంచాయతీలలో ఎన్నో ఏళ్లుగా బకాయి పడ్డ ఇంటి పన్నులు వసూలు అవుతున్నాయి, అంతేకాకుండా బ్యాంకుల లో పెండింగ్ లో ఉన్న రుణాలు కూడా క్లియర్ అవుతున్నాయి, ఇకపోతే బకాయి పడ్డ కరెంటు బిల్లులు కూడా చెల్లించి ఆయా శాఖల నుండి నో డ్యూ సర్టిఫికెట్లు పొందుతున్నారు, దీంతో ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన బకాయిలు చెల్లింపులు జరగడంతో గల్లా పెట్టలు గరం ,,,గరంగా మారాయి,, పంచాయతీ లలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు పోటాపోటీగా వచ్చి ఎందుకైనా మంచిదేనని పంచాయతీ ఇంటి పన్నులను వెంటనే చెల్లించడంతో గ్రామపంచాయతీ ఆదాయ వనరులు కూడా ఒకేసారి పెరిగిపోయాయి, ఈసారి ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన నిబంధనలు, షరతులు కఠినంగా మారడం వల్ల నిరుద్యో గులు ఉద్యోగాల కోసం తిరిగినట్లు, ఎన్నికల పోటీ చేసే సర్పంచ్ ,వార్డు సభ్యులు , ఇంటి పన్ను,కులం, విద్యుత్, బ్యాంక్ లలో నో డ్యూ, సర్టిఫి కెట్లు పొందడానికి కార్యాలయాల చుట్టూ పరుగులు పెడుతున్నారు, ఏదేమైనా, ఎన్నికల పుణ్యమా అని బ్యాంకు లోన్లు, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు చెల్లింపులు చకచకా జరిగిపోతున్నాయి, కులం, సర్టిఫి కెట్లు పొందడానికి రెవెన్యూ కార్యాలయం, మీసేవ కేంద్రాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు,

# ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :**
కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆచార్య మంద సారంగపాణి ఆచార్య కృష్ణవేణి ఆచార్య గాదె సమ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ. సందర్భంగా విశ్రాంతి ఆచార్యులు మంద సారంగపాణి, చింత సమ్మయ్య విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పూలే చేసిన సామాజిక సంస్కరణల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు వెంకటయ్య, సుజాత, శాస్త్రి విద్యార్థులు పాల్గొన్నారు.

**- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో..:**
దేశ సమసమాజ స్థాపన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతి రావు పూలే అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు శుక్రవారం రోజున కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ అధ్యక్షతన వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.జ్యోతి, పిడిఎస్‌యు కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కావ్య, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి మల్లేష్, నాగరాజ్ అజయ్, సాత్విక్, కృష్ణ, శివ, ప్రేమ్, ఆదర్శ్‌కుమార్, సాగర్, సాయి, కౌశిత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

**- దూరవిద్యకేంద్రంలో..:**
బహుజనులకు విద్య అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిబా పూలే అని పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగం మల్లేశ్వర్ గుర్తు చేసుకున్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం, దూరవిద్య కేంద్రంలోని పూలే ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పాస్ అధ్యక్షులు తాడూరి శాస్త్రి, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ నాయకులు డాక్టర్ కే బిక్షాలు, శ్రీరామ్ వీరయ్య, డాక్టర్ ఎన్ వీణ, కందుల తరుణ్, తుర్పాటి వేంకటేష్, మాలోత్ సురేందర్, పి.వైష్ణవి, యశస్విని, డాక్టర్ ఎస్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :**
యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన స్కూల్ఆఫ్ మానేజ్మెంట్ అధ్యాపకులు ఫిబ్రవరి19, 20 తేదీలలో జాతీయ సదస్సుకు తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ యొక్క ఆర్థిక సహకారంతో నిర్వహించే జాతీయ సదస్సు పోస్టర్‌ను కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రపంచ వ్యాపార నిర్వహణ పద్ధతుల్లో సమకాలీన సమస్యల పై రెండు రోజులు జాతీయ సమావేశం ఉంటుదని సమావేశం డైరెక్టర్ ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.రాజేందర్, ప్రొఫెసర్ పి అమరవేణి, ప్రొఫెసర్ పి వరలక్ష్మి, ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రహీమాన్ అధ్యాపకులు లెఫ్టినెంట్ ఎస్ డాక్టర్ స్వామి, డాక్టర్ ఏ సురేష్, డాక్టర్ అజ్మీరా రమేష్, డాక్టర్ కె సోమశేఖర్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ బక్కి శ్రీనివాస్, డాక్టర్ ఏ సునీత, డాక్టర్ మయూరి శ్రీవాస్తవ పాల్గొన్నారు.



# భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

## భూ నిర్వాసితుల ఆందోళనకు మద్దతు

**భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త**
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓసి టు గేట్ వద్ద పకీరు గడ్డ, ఆకుదారివాడ, హనుమాన్ నగర్ భూ నిర్వాసితులు చేస్తున్న ధర్నాకి తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ , వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్సీ కే సాగర్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి నేటి వరకు భూ నిర్వాసితుల నిరక్ష ్యం చూపుతోనే ఉందనీ, కనీసం వారికి నష్టపరిహారం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందనీ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవహరిస్తున్న నాన్చివేత తీరును మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఆకుదారి వాడా పకీరు గడ్డ లో బ్లాస్టింగ్ జరిగినప్పుడల్లా కెమికల్ స్మెల్ ద్వారా అనేకమైన ప్రజలు క్యాన్సర్ మరియు అనారోగ్య కారణాలవల్ల మరణించిన సందర్భాలు ఎన్నో ఇవేవీ పట్టించుకోకుండా సింగరేణి యాజమాన్యం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకటే కోణంలో ఆలోచిస్తూ ప్రజలను ఓట్ల కొరకు ఉపయోగించుకుంటున్నారు తప్పితే వారి మంచి చెడ్డలు చూడడం లేదు ఈ తీరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఉన్నది కావున ఇప్పటికైనా ప్రభుత్వము మరియు గౌరవ జిల్లా కలెక్టర్ స్థానిక జీఎం భూపాలపల్లి తో తక్షణమే విచారణ జరిపించి వాస్తవాలను సేకరించి గతంలో జారీ చేయబడిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అమలు చేసి భూనిర్వాసితులు పడుతున్న ఇబ్బందుల పట్ల జాప్యం చేయకుండా వారికి న్యాయం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ ఉంది లేని పక్షాన ఈ పోరాటానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తి మద్దతునిస్తూ వాళ్లకు ముందు అడుగుగా ఉంటూ వాళ్లకు న్యాయం చేకూరాంతవరకు అండగా ఉంటుందని ప్రభుత్వాన్ని మరియు అధికారం హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సామల శ్రీలత. జిల్లా నాయకులు సంపత్, మామిడి శ్రీకాంత్,గంధం రాకేష్, కళ్యాణ్,శ్రీను, జస్వంత్, శ్రీధర్, చంద్రశేఖర్, అశోక్, రాంబాబు,శ్రీకాంత్, వివేక్, వడ్డే శ్రీను, తదితరులు జిల్లా నాయకులు మండల పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు







## ప్రైవేట్ పాఠశాలలో షీ టీం సేవలపై అవగాహన సదస్సు

**భూపాలపల్లి టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:**
భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారి ఆదేశాలమేరకు షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ మరియు భరోసా వారు సంయుక్తంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ డి జి స్కూల్ నందు షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని, ముఖ్యంగా విద్యార్థిన్లు సోషల్ మీడియాతో జాగ్రత్త గా ఉండాలని తెలిపారు. విద్యార్థినిలు



చెడు అలవాట్లకు బానిసలు కావద్దని మరియు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం కి సమాచారం అందించాలని సూచించారు షీ టీం యొక్క మొబైల్ నెంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చునని ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినిలు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. మీ స్కూల్ మరియు హాస్టల్ పరిసరాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. భద్రతా పరమైన ఎలాంటి సమస్యలు ఉన్న మమ్మల్ని సంప్రదించాలని అదేవిధంగాఏదైనా సమస్య వచ్చినప్పుడు డయల్ 100 సేవలను వినియోగించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తుల వద్ద నుండి వీడియో కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దన్నారు. సైబర్ నేరాలు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని వివరించారు టీ సేఫ్ యాప్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ వారి సిబ్బంది మరియు భరోసా వారు పాల్గొన్నారు..

## అభివృద్ధి పనులకు నిరంతర ప్రక్రియ

**అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు**

**సంక్షేమం,అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**48,49 డివిజన్ లలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని**

**నవంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నాయిని నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 49 వ డివిజన్ ప్రగతి నగర్లో రూ.100 లక్షలతో మరియు 48 డివిజన్లో రూ.209 లక్షలతో అంతర్గత రోడ్లు అభివృద్ధి,సైడ్ డ్రైన్ నిర్మాణం,దర్గా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.స్థానిక ప్రజలను మమేకం చేస్తూ సాగిన ఎమ్మెల్యే నాయిని పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి పనులు గడిచిన రెండేళ్లలోనే చేపడుతున్నామని తెలిపారు.ఎక్కడ కూడా రాజకీయ భేదాలకు తావు లేకుండా అన్ని డివిజన్లను సమపాళ్లలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.ఒకే రోజు సుమారు 300 లక్షలతో పనులకు శంకుస్థాపనలు చేయడంలో మా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి కనపడుతుందని ఆయన అన్నారు.అనంతరం దర్గా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దర్గా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం అధికంగా ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని విద్యార్థులకు వెల్లడించారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి మన ప్రాంతానికి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమాలలో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు సత్రాజ్ బేగం, మనసా రామ్ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, సీనియర్ నాయకులు అమర్, మట్టెడ కుమార్, లెంకల శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు మల్లారెడ్డి, సింగారపు రవి ప్రసాద్, అధికారులు ఈ ఈ రవి కుమార్, డి ఈ శ్రీకాంత్, రవీందర్ (ఆర్ వి ఎం), ఏ ఈ లు అజీజ్, ప్రవలిక మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## షటిల్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రి వితరణ

కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీ షటిల్ కోర్టులో క్రీడాకారులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం షటిల్ ఆడుతూ ఆటతో పాటు ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకుంటూన్నారు. కాటారంకి చెందిన బొడ్డు రాజబాపు క్రీడాకారుల ఆటను చూసి వారిని ఉత్స హపరచటానికి రూ.1500ల విలువ గల షటిల్ కాక్‌ల బాక్స్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ..ముందుగా షటిల్ కాక్ బాక్స్ వితరణ చేసిన బొడ్డు రాజబాపును అభినందిస్తూ, ఈ ఉరుకుల పరుగుల జీవితంలో వ్యాయామం లేక అనేకమంది అనారోగ్యంకు గురువుతున్నారని, కావున ఈ బిజీ జీవితంలో డబ్బు సంపాదనతో పాటు ఆరోగ్యం కాపాడుకోవడం అంతే ముఖ్యం అని అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, హాట్కర్ రమేష్ నాయక్, గడ్డం కొమురయ్య, ఊదరి లక్ష్మణ్, పున్నం రమేష్, బొడ్డు రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

## హర్వేస్టర్‌ల నిర్వాహకులు తాలు లేకుండా కోతలు జరిగేలా చూడాలి

**-కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు**

**-కాటారం రైతువేదికలో అవగాహన సమావేశం**

కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త

వరి కోతల సమయంపై రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయ సమావేశాన్ని కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు అధ్యక్షతన కాటారం రైతు వేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ నాగరాజు అధ్యక్షతన వానకాలం 2025-26 సీజన్‌కు గాను హర్వేస్టర్ మాజమానులకు, డ్రైవర్‌లకు పలు సూచనలు చేశారు. వరికోత సమయంలో హర్వేస్టర్ బ్లోయర్ ఆన్ మోడ్‌లో ఉండేలా, ఆర్‌పిఎం 18-20 మధ్యలో ఉండేలా, గేర్ పోజిషన్ బి నుండి ఏ కి ఉండేలా సరిచేసుకొని ఎటువంటి తాలు లేకుండా, వరికోత జరిగేలా వ్యవసాయ అధికారులు సూచించారు. అదేవిధంగా పిఏసిఎస్, ఐకేపి సెంటర్ నిర్వాహకులతో సీజన్ వరిధాన్యం కొనుగోలులో భాగంగా సెంటర్‌లలో త్రాగునీటి వసతి, టాయిలెట్స్, టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాల్సిందిగా సూచించారు. తూర్పారం పట్టి, తాలు తాలు లేని ధాన్యాన్ని సెంటర్‌లకు తీసుకొని రావాలని ఏఈఓలకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజుతో పాటు, మండల వ్యవసాయ అధికారిణీ పూర్ణిమ, పిఏసిఎస్ సిఈఓ ఎడ్ల సతీష్, పోలీస్ సిబ్బంది, ఏఈఓలు, హర్వేస్టర్ యజమానులు, రైతులు పాల్గొన్నారు.



## జీపి ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సంకీర్త్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆకస్మికంగా పరిశీలించాఉ. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలపై కఠిన పర్యవేక్షణ, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల సందర్భంలో శుక్రవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ గణపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్, గణపురం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్, పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.



నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛిత పరిణామాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు భరోసా కల్పించే వాతావరణం సృష్టించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలలో శాంతి భద్రతలను కాపాడటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని, ఎన్నికల ప్రక్రియను భంగపరచే ప్రయత్నం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే ఎన్నికల నేపథ్యంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి ఘటనలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను సూచించారు.

## చట్టవిరుద్ధమైన లక్కీడ్రాలపై పోలీసుల ఉక్కుపాదం

**-అనుమతులు లేని లక్కీడ్రాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి..**

**-లక్కీడ్రాల పేరిట ప్రజలను మోసం చేస్తే చర్యలు తప్పవు..**

**-అత్యాశకు పోయి ప్రజలు డబ్బులు పోగొట్టుకోవద్దు..**

**-కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి**

**-ఎస్ఎస్ఆర్ లాడ్జి యజమాని శ్రీనివాస్ రెడ్డిపై కేసు నమోదు**

మహదేవపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో డబ్బులను అనుమతి లేని లక్కీ డ్రాలో పెట్టి మోసపోయి డబ్బులను పోగొట్టుకోవద్దని కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి ప్రజలకు సూచించారు. గత కొద్ది రోజుల క్రితం కాళేశ్వరం గ్రామంలోని ఎస్ఎస్ఆర్ లాడ్జి ఎక్కువ ధరకు అమ్మాలనే దుద్ధ్యంతో అనుమతి లేని లక్కీ డ్రా నిర్వహిస్తున్న లాడ్జి యజమాని సంతోషం శ్రీనివాస్ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇలాంటి వారెవరైనా అనుమతులు లేకుండా లక్కీ డ్రాలు నిర్వహించి ప్రజలను మోసం చేయాలని చూసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి తెలిపారు.

## ఏడవ రోజు కొనసాగిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

భూపాలపల్లి టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజు కొనసాగాయి.. ఈ దీక్షలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నేతలు రవి పటేల్, ఎస్ పీ కే సాగర్ దీక్ష శిబిరానికి వచ్చి వారి సంఘీభావం తెలియజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ అధికారం లేనప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే జర్నలిస్టులకు నేనున్నానని ఎవరికి ఏ అవసరం ఉన్న ముందు వరుసలో ఉంటానని ప్రగల్బాలు పలికాడని ప్రస్తుతం జర్నలిస్టులు జిల్లా కేంద్రంలో ఏడు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే కు కానరావడం లేదని మాట్లాడారు.. జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే స్పందించి గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఇచ్చిన పట్టాలను పునరుద్ధరించి జర్నలిస్టులకు స్థలాలు కేటాయించాలని వారికి ఆర్థిక సహాయం చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా మాట్లాడారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలి

భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

విద్యార్థులలో శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలని భూపాలపల్లి జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ప్రతిభ పాటల పోటీలు చెకుముఖి పోటీలు భూపాలపల్లి లోని మాంటిసోరి స్కూల్లో శుక్రవారం జరిగాయి. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రైవేట్, రెసిడెన్షియల్ విభాగం నుండి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పొగకుల రాధాకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంచుకోవాలని నిత్యజీవితంలో సైన్స్ పట్ల ప్రతి ఒక్కరూ మక్కువ పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఉన్న అభిరుచిని పెంచడానికి మండల పాఠశాల మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మాంటిసోరి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సీన్ జోన్స్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ మరింత అభివృద్ధి సాధించాలని ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిజ్ఞానం పెంచుకోవాలి అని అన్నారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో మహా ముత్తారం ఎం ఈ ఓ రవీందర్ రెడ్డి గౌరవ అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం సత్యాన్వేషణ చేయాలని చూసి ప్రయోగ పూర్వకంగా పరిశోధనలు చేయాలని జిల్లా నుండి రాష్ట్రస్థాయిలో బహుమతులు కైవసం చేసుకుని జిల్లా పేరు నిలపాలని అన్నారు. కార్యక్రమంలో బయాలజీ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు బి ప్రభాకర్ రెడ్డి, యూటీఎఫ్ జిల్లా బాధ్యులు నక్క తిరుపతి, రామయ్య, జన విజ్ఞాన వేదిక ఆయా మండలాల కన్వీనర్లు సునీల్, అర్జున్, సుదం సాంబమూర్తి, క్యాతం శ్రీధర్, కామిడి సతీష్ రెడ్డి, నరసింహ, కుర్రి శ్రీనివాస్, శివశంకర్ పాల్గొనగా సుమారు 150మంది విద్యార్థులు పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో జిల్లా పరిషత్ పాఠశాల విభాగంలో ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ రేగొండ, ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ మోట్లపల్లి, తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ కాటారం, ప్రైవేటు పాఠశాల విభాగంలో మాంటిసోరి పాఠశాల, భూపాలపల్లి గ్రీన్వుడ్ పాఠశాల, భూపాలపల్లి తృతీయ బహుమతి డి ఏవి స్కూల్ మరియు రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ బహుమతి పీజీ మోడల్ స్కూల్ దోబ్బలపాడు మహా ముత్తారం ద్వితీయ బహుమతి ఎం జే పి రేగొండ తృతీయ బహుమతి కాటారం లో గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా అతిథులు మండల కన్వీనర్లు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విజేతలకు ప్రశంసా పత్రంలు మేమంటోలు అందజేశారు.



# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

దుగ్గొండి,నవంబర్ 28,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మండలంలోని గిర్నిబావి జీఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ విసిరోతి స్థాయి సమావేశం జరిగింది.శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ కోసం నిరంతరం సైనికుడిలా పనిచేయాలన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే విధంగా పాటుపడాలన్నారు.ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరీక్షలు అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో బలపరిచిన అభ్యర్థిని ఒక్క తాటిపై నిలబడి గెలుపొందే దిశగా కృషి చేయాలన్నారు.పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నందున అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి మెంబర్ రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్రావు, డాక్టర్ పులి అనిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, బూర్గు రవీందర్,ఆవుల నరసింహారెడ్డి, ఇంగోలి రాజేశ్వరరావు,ఓలిగే నర్సింగరావు, మట్టరాజు,శ్రీనివాస్ రెడ్డి,దంజానాయక్, వెంకటయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు లింగాపురం విద్యార్థిని

చెన్నారావుపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం అబ్బుస్ అలీ తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు జిల్లా స్థాయిలో జరిగాయన్నారు ఇందులో ప్రభుత్వ పాఠశాల తరఫున జడ్పీహెచ్ఎస్ లింగాపురం విద్యార్థులు మొదటి బహుమతి మొదటి బహుమతిగా పదో తరగతి విద్యార్థిని అక్షిత, 9వ తరగతి నుంచి రిషి 8వ తరగతి సత్తా చాటడం జరిగిందన్నారు. ఇందులో వర్షిని మొదటి బహుమతిసాధించి రాష్ట్రస్థాయికి ఎన్నిక అయిందన్నారు. దీనికి గైడ్ టీచర్ గా జి ఇంద్ర కరుణాకర్ రెడ్డి సార్, మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ గా అనిల్ కుమార్ చౌదరి కన్వధార వ్యవహరించాలన్నారు కాగా వీరికి మన జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు చేతుల మీదగా సర్టిఫికెట్స్ బహుమతి నీ అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎండి అబ్బుస్ సలీంని, గైడ్ టీచర్స్ ఇతర సిబ్బందిని డిఈఓ తోపాటు ఎంఈఓ సరళ తదితరులు అభినందించారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



సంఘసంస్కర్త, బహుజనుల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే ప్రాంగణం వద్ద బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఓబీసీ చైర్మన్ ఒర్సు తిరుపతితో పాటు బిసి సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, దళిత ప్రజా సంఘాల జేఏసీ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఒర్సు తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు నామాల సత్యనారాయణ, బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు కొల్లూరి లక్ష్మీనారాయణ, ఒర్సు సాంబయ్య, కందికొండ కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు జనగాం కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కల్లేపల్లి ప్రణదీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమం

భూపాలపల్లి టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:



భూపాలపల్లి మండలం ఆజాంనగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి సూచనల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్ రాజేశ్వరి అధ్యక్షతన బాల్యవివాహాల పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేశ్వరి మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, బాల్యంలో చదువుకోవాల్సిన పిల్లలకి పెళ్లిళ్లు చేస్తే బాల్యవివాహాల నిషేధ చట్ట ప్రకారం వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలపడం జరిగింది అలాగే నేటి బాలలే రేపటి పౌరులుగా, నవ సమాజ నిర్మాణానికి నాంది కావాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, జెండర్ స్పెషలిస్ట్ అనూష, సఖి కౌన్సిలర్ మాధవి, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్ అంగన్వాడీ టీచర్లు, బాలింతలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు అని రాజేశ్వరి తెలిపారు.

## స్థానిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**-స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ**

చెన్నారావుపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



ఏమాత్రం తప్పిదాలు లేకుండా అందరి సమిష్టి కృషితో స్థానిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడో విడత డిసెంబర్ 17 జరగనున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం చెన్నారావుపేట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు జోనల్ అధికారులు, రూట్ అధికారులకు ఎంపీడీవో వెంకట శివానంద్ అధ్యక్షతన శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు.మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు ఎన్నికల శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు గ్రామాభివృద్ధికి మూలస్తంభం అని, ప్రతి ఓటరుకు ఓటు హక్కు పవిత్రమైన బాధ్యత అని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బందికి శిక్షణ, బూత్ వారీగా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల వంటివి అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు. అలాగే ఇందులో పాల్గొన్న తహసీల్దార్ దిలావర్ అబీద్ అలీ, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకట శివానంద్, ఎస్సై రాజేష్‌రెడ్డి లు మాట్లాడారు. అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను అందజేసిన పోలీసులు

భూపాలపల్లి టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు సెల్ ఫోన్ లను ఎస్సై రవళి రెడ్డి బాధితులకు అందించారు.. స్టేషన్లోని వివిధ గ్రామాలకు చెందిన అంబాల శ్రీలత, గుడి దేవుని నరేష్, దుండ్ర సాయి గణేష్ల ఫోన్లు పోగొట్టుకోగా వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.. భూపాల్ పల్లి పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం సి ఈ ఐ ఆర్ పోర్టల్ ఉపయోగించి స్టేషన్ కానిస్టేబుల్ సుంకే మహేష్ పటేల్ ఫోన్లను గుర్తించినట్లు వెల్లడించారు.. బాధితులు ఎస్సై రవళి రెడ్డికి, కానిస్టేబుల్ మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు..



## దీక్షా దివాస్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా పార్టీ అధ్యక్షురాలు

భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త



చావునోట్లో తలపెట్టిన కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన నాటి ఉద్యమస్మృతులను నెమరు వేసుకుందాం అంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం దీక్షా దివాస్ పోస్టర్లను భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

రేగొండ నవంబర్ 28 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం గోరుకొత్తపల్లి మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన మోర దేశపతి (28) ములుగు వెళ్లి తిరిగి వస్తుండగా గోరుకొత్తపల్లి శివారులో స్మశాన వాటిక దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టాడు. ఈ సంఘటనలో దేశపతి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై దివ్య తెలిపారు. ద్విచక్ర వాహనం వెనకాల ఉన్న రాజకుమార్ కు తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ తెలిపారు. రాజ్ కుమార్ ను 108 వాహనంలో పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి ఎస్సై దివ్య చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## టి.పి. యు.ఎస్ నూతన మండల శాఖ ఎన్నిక

చిట్యాల, నవంబర్ 28 ప్రభాతవార్త:





తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సట్లపల్లి మధు, ప్రధాన కార్యదర్శిగా లకు రంజిత్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకుడు కొడగండ్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల దశలవారీగా ఉద్యమాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# నామినేషన్ పత్రంలో ఖాళీలు ఉంచకూడదు

**జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్.**

**నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచన.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.** గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని , నామినేషన్ పత్రం లో ఖాళీలు ఉంచకూడదని ఈ క్రింది సూచనలు పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

**గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ దాఖలు పై పలు సూచనలు.**

1.నామినేషన్‌తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలి. ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే, అతను,ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు దాఖలు చేయాలి. డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కానీ, నోటరీ కానీ అవసరం లేదు.

2. అన్ని నిలువు వరుసలను పూరించాలి. ఏ కాలమ్‌ను ఖాళీగా ఉంచకూడదు. ఏదైనా వస్తువుకు సంబంధించి అందించడానికి సమాచారం లేకుంటే, సందర్భానుసారంగా "నిల్" లేదా "వర్తించదు" అని పేర్కొనాలి.

3. స్వీయడిక్లరేషన్ టైప్ చేయాలి లేదా స్పష్టంగా మరియు చక్కగా వ్రాయాలి. అభ్యర్థులు నామినేషన్ పత్రాన్ని పూర్తిగా నింపవలసి ఉంటుంది ఎక్కడ ఖాళీలు ఉంచకూడదు.

4. పోస్టల్, బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థి నూతన బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకోవాలి.

5. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలి.

6. సర్పంచ్, వార్డ్ మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుంది.పై సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పక పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇతర పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరిక

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి అశోక్ సాదరంగా ఆహ్వానించారు. మండలంలోని మెద్దులగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ విధివిధానాలు అభివృద్ధి నచ్చి,శుక్రవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిని డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ సాధారంగా కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, మెదులగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యూత్ గ్రామ అధ్యక్షుడు తుడుసుకు కుమార్,కత్తుల రాజు, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి ఎలగందుల మొగిలి, ఆధ్వర్యంలో పిఎసిఎస్ పన్నాల ఎల్లారెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు మరియు రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలనను ఆదర్శంగా తీసుకుని ములుగు నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని నమ్మి మొద్దులగూడెం గ్రామం నుండి బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క ని, సీతక్క అధికారంలోకి వచ్చిన రెండు సంవత్స రాల కాలంలోనే ఎన్నో అభివృద్ధి పథకాలతో ముందుకు తీసుకుపోతుంది అని అన్నారు. ములుగు జిల్లాలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే సీతక్క



లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధి, విధానాలు, కొనసాగిస్తున్న ప్రజా పాలనను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు చూస్తున్నారని గ్రహించి, బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దూసుకు పోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, తండా రవి, వాసం శ్రావణ్, చింతపండు లక్ష్మీనారాయణ, ఇర్ప విజయ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాలంపేట సర్పంచ్ పోటీ అభ్యర్థులుగా శ్రీనివాస్ రాజు

**పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి**





**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** పల్లెల్లో స్థానిక సంస్థల సమరం మొదలైంది. మొన్న నోటిఫికేషన్ ఇచ్చినప్పటినుండి గ్రామాలన్నీ సందడిగా మారాయి. సర్పంచ్ ఆశావాహులందరూ టికెట్ కోసం ప్రయత్నాలు కొనసాగి స్తున్నారు. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, ముఖ్య నాయకుల వద్ద సర్పంచి అభ్యర్థిత్వం కోసం జోరుగా పైరవీలు చేసుకుంటున్నారు. సమయం తక్కువగా ఉండటంతో పార్టీలు సైతం గెలుపు అభ్యర్థుల కోసం వెతుకు చున్నారు. సర్పంచ్ ఎన్నికలు అంటే పార్టీలు కాకుండా మంచి వ్యక్తుల మీద ఓటర్ల దృష్టి ఉంటుంది కనుక, ప్రజలతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తుల కోసం పార్టీల నాయకులు మంచి అభ్యర్థుల కోసం వెతుకుతున్నారు. అందులో భాగంగానే మొదటగా పాలంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ మద్దతు గల అభ్యర్థిగా వకుళభరణం శ్రీనివాస్, బిఆర్ఎస్ మద్దతు అభ్యర్థి చల్లగొండ రాజు, లను సర్పంచ్ అభ్యర్థులుగా పార్టీలు నియమించాయి. కాగా ఇద్దరు అభ్యర్థులు కూడా గత కొంతకాలంగా గ్రామ ప్రజలకు పలు సేవా కార్య క్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు వివిధ రకాలుగా పనులు చేస్తూ దగ్గరవుతున్నారు.

# డీజిల్ కాలనీలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

**నవంబర్28(ప్రభాతవార్త)కాజీపేట మండల్**

డీజిల్ కాలనీ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పసునూరి. మనోహర్ ఆధ్వర్య ంలో, నిర్వహించారు,తొలుత మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీసోదరులు, రాజారపుయాదగిరి, కొమరవెల్లి,శ్రీనివాస్ లు పూలమాల వేసినివాళులర్పించారు. ముఖ్య అతిథి పసునూరి.మనోహర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 18వ శతాబ్దంలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ఐక్యతకు పాటుపడినాడు.అనేక రచనలు చేసి సమాజాన్ని ఉత్తేజ పరుస్తాయి. ముఖ్యంగా ,రచనలు,గులాంగిరి, షెత్కర్యాచ అసూద్ అను రచనలు చేసి సమాజాన్ని మేలు కొల్పినారు.అని,పసునూరి.మనోహర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గబ్బెట. ఎల్లేష్, కొమురవెల్లి. శ్రీనివాస్, బాదావత్. రాము,కేశబోయిన,.రమేష్ కుమార్, ఎర్ర. శ్రీనివాసరావు, పొలిమేర. గోపి,పాడి శెట్టి.జార్జి, రాజారపు.యాదగిరి, మహమ్మద్. బిలాల్,మాచర్ల.శేఖర్,కంకణాల.సురేందర్,సిరిసిపల్లి. సుధాకర్, కొండ్ర.తిరుపతి,నదునూరి. జానకిరామ్, నందిపాక. శంకర్,కందిరాజు, బొడ్డు.దేవయ్య,నదునూరి.శ్రీనివాసరావు,టీ.సమ్మయ్య,నదునూరి.దుర్గాప్రసా ద్,అచ్చయ్య,ఐలయ్య,వి.శ్రీనివాస్,నదునూరి.రాజాలక్ష్మణ్,రాజు,లక్ష్మయ్య,తదితరులు,నివాళులు అర్పించారు.





# ములుగు వార్త

## పారుతున్న తాగునీరు.... పారిపోయిన బాధ్య(ధ్యు)తలు...

**వృధాగా పోతున్న తాగునీరు వాహనాలు దిగబాటు**

**రామప్ప పార్కింగ్ లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పరిస్థితి**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** తాగునీటి కోసం తల్లాడుతున్న గ్రామాలను చూశాం కానీ..,.. ఇక్కడ మాత్రం 24 గంటలు తాగునీరు ఉప్పొంగు తుంది. మండలంలోని పాలంపేట లో గల ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయం పార్కింగ్ స్థలంలో కొన్ని నెలలుగా త్రాగునీరు వృధాగా పోతున్నాయి. తద్వారా పార్కింగ్ స్థలం దిగబాటుకు గురై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు లోనవు తున్నారు. వాటర్ ట్యాంక్ కు ఆన్ ఆఫ్ ట్యాప్ లు పెట్టకపోవడం వలన రోజూ ఉదయం మిషన్ భగీరథ సిబ్బంది వాటర్ ట్యాంక్ నింపడం తో 24 గంటలు తాగునీరు వృధాగా పోతున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. పార్కింగ్ స్థలం మొత్తం బురద మయంగా మారి బురదలో వాహనాలు పార్కింగ్ చేయడం ఇబ్బందిగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న గ్రామపంచాయతీ సమస్యలు ఎందుకు పట్టించుకోవడంలేదని పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు అధికారులు దృష్టికి తేవడం జరిగిందని పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మీ దేవర కృష్ణుడి కళ్యాణ మహోత్సవం...

**ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క...**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని నాయక పోడు కులస్తుల ఆరాధ్య దైవమైన లక్ష్మీ దేవర కృష్ణుడి పరిణయ కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. కన్నుల పండుగగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ , శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకపోడు కులస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించి, లక్ష్మీ దేవర వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవర యొక్క ఆశీస్సులు, ఆశీర్వచనాలు మంత్రి సీతక్కకు అందజేశారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి జంగిలి శ్రీలత రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, జిల్లా నాయకులు మిల్కురి ఐలయ్య, చీకుర్తి రమేష్ ,మామిడి శెట్టి స్వామి, కుల పెద్ద మనుషులు గుర్రం రాజు, గుర్రం రమేష్ ,పెరుక పోశాలు, గాలి సమ్మయ్య ,మేకల రాజేష్, మునలి కనకయ్య, గాలి లక్ష్మణు ,పొలం రమేష్, మేకల సమ్మయ్య, ఖమ్మం సారయ్య, పోలం కృష్ణ, గుర్రం సంపత్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి కోటి, మహిళలు తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత





**ప్రభాతవార్త ఏటూర్ నా గారం నవంబర్ 28:** ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు( లక్ష్మణ్ బాబు) సతీమణి శ్రీలత శుక్రవారం పార్టీ శ్రేణుల కోలాహలం నడుమ ఊరేగింపుగా బయలు దేరి స్థానిక గ్రామపంచాయతీ నందు నామినేషన్లను దాఖలు చేశారు .ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ములుగు జిల్లా వెనుకబడిన ఆదివాసి ప్రాంతం కావడంతో ప్రత్యేక దృష్టితో జిల్లా అభివృద్ధి కొరకు నిత్యం పాటు పడుతు ప్రజా క్షేత్రంలో కొనసాగుతూన్నామని ,ఏటూరు నా గారం మేజర్ గ్రామపంచాయతీ జనరల్ స్థానం కేటాయించడంతో పుట్టినఊరుకు సేవ చేయాలనే లక్ష్యంతోగ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఈరోజు సర్పంచ్ అభ్యర్థిగా మా సతీమణి శ్రీలతనామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ము లుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి,పోరిక గోవింద నాయక్, భూక్య జంపన్న,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి ,నూతి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ఈసంరామ్మూర్తి, మాజీ ఎంపీపీ తూ రం పద్మ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ద్, కా కులమర్రి ప్రదీప్ రావు,తాడూరిరఘు.వలి బాబా,కుమ్మరి చంద్రబాబు, అల్లి శ్రీనివాస్ ,మాదరి రామయ్య, గండేపల్లి నరసయ్య, ఎండి ఖాజా పాషా, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసీఆర్ పోరాట ఫలితమే నేటి తెలంగాణ స్వరాష్ట్రం

**నవంబర్ 28 ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ నేడు 29112025 అనగా శనివారం రోజున నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద నిర్వహించనున్న దిక్షా దివస్ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు 53వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ. కేసీఆర్ గారి పోరాట స్ఫూర్తే నేటి తరానికి ఆదర్శం. 16 ఏండ్ల క్రితం కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే పోరు రణ నినాదం ఉద్యమించి స్వరాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వంలో సాధించారు60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి ముద్దుబిడ్డ కేసీఆర్. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి కొట్లాడి తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించడం జరిగింది. 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలవడం జరిగింది. నాటి ఉద్యమ చరిత్రను నేటి తరానికి తెలిపేందుకే దిక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాం.నేడు శనివారం రోజున బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్షీ ్మకాంతరావు హాజరవుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ రావు, బోయినపల్లి రంజిత్ రావు, ఇమ్మడి లోహిత రాజు, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, జోరిక రమేష్, డివిజన్ అధ్యక్షులు కంజర్ల మనోజ్ కుమార్, పున్నం చందర్, కొండ శ్రీనివాస్, పులి విక్రమ్, ఖలీల్, దువ్వ కనకరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, నీలం సుహాస్, కోటేశ్వర్ రావు, చిన్న, రంజిత్, సీనియర్ నాయకులు రిజ్వానా మసూద్, నరెడ్ల శ్రీధర్, కొండపాక రఘు, జానకీ రాములు, బుద్దె వెంకన్న, సల్వాజీ రవీందర్ రావు, నయీమొద్దీన్, నార్లగిరి రమేష్, పానుగంటి శ్రీధర్, మూటిక రాజు యాదవ్, అఫ్జల్, నాయకులు తక్కళ్లపల్లి వినీల్ రావు, రవీందర్ రెడ్డి, గొర్రె విజయ్, మిట్టపెల్లి రమేష్, మహేందర్, రమేష్, గుండు శ్రీను, శ్యామ్ రెడ్డి, రాజ్‌కుమార్, అనిల్, బరిగెల వినయ్, ఇస్మాయిల్, పుల్లయ్య, సుమన్, కోండ్ర శంకర్, ప్రసాద్, దేవమ్మ, సారిక, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, వీరస్వామి, సందీప్ యాదవ్, పరుశురాం శేఖర్, తదిరతలు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ పితామహుడు మహాత్మా జ్యోతీరావు పూలే

### హనుమకొండ బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ

**నవంబర్ 28, ప్రభాతవార్త,(హన్మకొండ టౌన్ :**




భారతదేశానికి అసలైన మహాత్ముడు జ్యోతీరావు ఫూలే అని హన్మకొండ బార్ అసోషియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అన్నారు. మహాత్మా ఫూలే 135 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన అధ్యక్షతన హనుమకొండ బార్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులంతా మహాత్మా జ్యోతీరావు ఫూలే స్ఫూర్తితో సంఘ పరివర్తన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలి ఆధునిక సాంఘిక విప్లవకారుడు ఫూలే మహిళలకు, శూద్రులకు, అస్పృశ్యుల హక్కుల కోసం, మానవ హక్కుల కోసం పోరాడిన నాయకుడని ఆయన కొనియాడారు. అసమానతలకు వ్యతిరేకంగా శత్రువుతో బరిగేసి పోరాడిన వీరుడు ఫూలే అని సీనియర్ న్యాయవాది గుడిమల్ల రవి అన్నారు. బహుజన సమాజాన్ని విముక్తి చేయడానికి ఉద్యమించిన తొలి విప్లవకారుడు ఫూలే అని, తొలి కార్మిక సంఘాన్ని స్థాపించిన కార్మిక ఉద్యమ పితామహుడనీ, తొలి రైతు ఉద్యమ నేత, తొలి వ్యవసాయ కూలీ ఉద్యమ నేత, తొలిసారి అణగారిన వర్గాల చరిత్ర రాసిన చరిత్రకారుడనీ న్యాయవాది డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అన్నారు. ఫూలే తన భార్య సావిత్రిబాయి ఫూలేకు చదువు చెప్పి తొలి మహిళా టీచరుగా చరిత్ర సృష్టించాడని సీనియర్ అడ్వకేట్ గంధం శివ కీర్తించాడు. ఆ మహనీయుని స్ఫూర్తితో బహుజనులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చాడు. చిన్ననాడు అనుభవించిన కుల వివక్ష ఫూలేను ఆలోచించేలా చేసిందనీ, కుల అసమానతలను సమర్థించే కల్పితకథలను, ఆచారాలను ఆయన తిరస్కరించేలా చేసిందని న్యాయవాది సాయిని నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్, సీనియర్ న్యాయవాదులు జయాకర్, చిల్లా రాజేంద్ర ప్రసాద్, కృష్ణస్వామి, గుడిమల్ల రవికుమార్, కొత్త రవికుమార్, దయాన్ శ్రీనివాస్, నల్ల మహాత్మా, అంబేద్కర్, వెంకటేష్, సునీల్ కుమార్, కమలాకర్, నిఖిల్, న్యాయవాదులు చిరంజీవి, సురేందర్, జి ఆర్ శ్రీనివాస్, సాయిని నరేందర్, గంధం శివ, వేముల రమేష్, జన్ను ప్రభాకర్, ఎగ్గడి సుందర్ రామ్, దండు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు..

**మహాదేవపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే ఎస్ఐ, తన సిబ్బందితో యుక్తంగా బ్రాహ్మణపల్లి అటవీ ప్రాంతంలో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించినట్లు తెలిపారు. దీనితోపోలీసులను చూసి పారిపోతుండగా వారిలో ముగ్గురు వ్యక్తులను పట్టు కొన్నట్లు తెలిపారు. కాగా ఐదుగురు పరారి లో ఉన్నట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుండి రూ.1800, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె. పవన్ కుమార్ తెలిపారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

### గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మంత్రి సీతక్క



**ప్రభాతవార్త ఏటూరునాగారం నవంబర్ 28:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ,గెలుపేలక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.మండల కేంద్రం లోని బి ఆర్ ఫంక్షన్ హాల్ నందు మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారంఏర్పాటు చేయగా ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లా డుతూ ఐకమత్యంతోగెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప, గడపకు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ యొక్క ఆవశ్య కతను ప్రజలకు తెలియజేయాలని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన ప్రతి ఒక్క అభివృద్ధి పనిని ప్రజలకు చేరవేసి స్థానిక అభ్యర్థు లను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, పాల్గొన్నారు.

## రెండో రోజు నామినేషన్ల పర్వం

### మండలంలో మొత్తం19 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 28:** ఏటూరు నాగారం మండలంలో 12 గ్రామ పంచాయతీల పరిధిలో రెండవ రోజు మొత్తం 19 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు అయినట్లు మరియు 9 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు అయినట్లు శుక్రవారం అధికారులు వెల్లడించారు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఏటూరు నాగారం సర్పంచ్ అభ్యర్థి 1, శివాపూర్ 2, కొండాయి 3 , రొయ్యూరు 1, షాపెల్లి 4, చల్పక 1, శంకరాజు పల్లి 1, అల్లం వారి ఘన్పూర్ 1, మరియు మొదటి రోజు 5 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు అయినట్లు, 9 మంది వార్డు సభ్యులుగా శంకరాజు పల్లి నుండి 5 అల్లం వారి ఘనపూర్ 1, ఏటూరు నాగారం 1, శివాపూర్ 2 నామినేషన్ దాఖలు అయినట్లు అధికారులు వెల్లడించారు.

## డాక్టర్.అంకతి.రాజుకు శుభాకాంక్షలు తెలియజేసిన,బండి.రాజు

**నవంబర్28(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

డీఆర్డీఎల్(డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్,లాబోరేటరీ) డైరెక్టర్,అంకతి.రాజు కు వరంగల్,ఎన్.ఐ.టిలో పిహెచ్.డి పట్టా తీసుకున్న సందర్భంగా కాజిపేట్, మండల్ ,ఓ.బి.సి, అధ్యక్షుడు, బండి.రాజు, హరినాథ్,సురేష్,వర్మ, శుభాకాంక్షలు తెలియజేశారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

నవంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రోజున మహాత్మా జ్యోతి బా పూలే వర్ధంతి కార్యక్రమం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కి పాటుపడిన మహనీయుడు పూలే అని కొనియాడారు. స్వాతంత్ర్యానికి మునుపే



బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపేది చదువే అని చాటిచెప్పి, చదువులు చెప్పిన వ్యక్తి జ్యోతి బా పూలే. అమ్మ సావిత్రీ బాయి పూలే సహితం మహిళల చదువుల కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. బీసీలు సంఘటితమై హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ రావు, బోయినపల్లి రంజిత్ రావు, సోదా కిరణ్, ఇమ్మడి లోహిత రాజు, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, జోరిక రమేష్, డివిజన్ అధ్యక్షులు కంజర్ల మనోజ్ కుమార్, పున్నం చందర్, కొండ శ్రీనివాస్, పులి విక్రమ్, ఖలీల్, దువ్వ కనకరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, నీలం సుహాస్, కోటేశ్వర్ రావు, చిన్న, సీనియర్ నాయకులు నరెడ్ల శ్రీధర్, కొండపాక రఘు, జానకీ రాములు, బుద్దె వెంకన్న, సల్వాజీ రవీందర్ రావు, నయీమొద్దీన్, నార్లగిరి రమేష్, పానుగంటి శ్రీధర్, మూటిక రాజు యాదవ్, అఫ్జల్, నాయకులు మిట్టపెల్లి రమేష్, మహేందర్, రమేష్, గుండు శ్రీను, శ్యామ్ రెడ్డి, రాజ్‌కుమార్, అనిల్, బరిగెల వినయ్, ఇస్మాయిల్, పుల్లయ్య, సుమన్, కోంద్ర శంకర్, దేవమ్మ, సారిక, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 30న వైబ్రంట్ అకాడమీ టాలెంట్ టెస్ట్

నవంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : శుక్రవారం రోజున వై బ్రాంట్ అకాడమీ (కోటా రాజస్థాన్) హనుమకొండ సెంటర్ లో ఏర్పాటు చేయబోతున్న స్కాలర్ షిప్ కమ్ ఎర్లీ అడ్మిషన్ టెస్ట్( సీట్ )కు ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం అని వైబ్రాంట్ అకాడమీ డైరెక్టర్ చిట్టి రాజేందర్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క సృజనాత్మకతను వెలికి తీయడానికి ఆదివారం 30 నవంబర్ రోజున టాలెంట్ (సీట్ ) టెస్ట్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నాము అని తెలియజేశారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ చిట్టి రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ దేశంలోని అగ్రగామి విద్యాసంస్థ అయిన వై బ్రాంట్ అకాడమీ లో వేల సంఖ్యలో ఐఐటి మరియు నీట్ సీట్లను సాధించడం జరిగింది కావున అదే స్ఫూర్తితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని నిరూపించడానికి ఇది ఒక్క గొప్ప



అవకాశంగా భావించి అధిక సంఖ్యలో పాల్గొనగలరు ఇట్టి పరీక్షల్లో ఉత్తీర్ణత కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు ట్యూషన్ ఫీజు పూర్తి ఉచితంగా కల్పించడానికి నిర్ణయించడమైనది. మిగతా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మార్కుల ఆధారంగా ట్యూషన్ ఫీజులో కొంత రాయితీ ఇవ్వడానికి నిర్ణయించడం అయినది. అదేవిధంగా ప్రతి స్కూల్ లో జరిగిన స్కాలర్ షిప్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థిని, విద్యార్థులకు ట్యూషన్ ఫీజులో రాయితీ ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్ శేషు కుమార్, అకాడమీ హెడ్ రామకృష్ణ, ఏ జి ఎం " ఎస్ గుండాల రాజు, మాలోత్ నారాయణ సింగ్, దండు రాజు, మరియు కోఆర్డినేటర్ రాము మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 99630 177 99, 99089 833

# ఆర్టీసీ మేడారం జాతర సమీక్షా సమావేశం

## పాల్గొన్న రీజియన్ లోని తొమ్మిది డిపోల మేనేజర్లు

నవంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : గురువారం వరంగల్ రీజియన్ పరిధిలోని 9 డిపోల మేనేజర్లు, ట్రాఫిక్ సూపర్వైజర్లు, మరియు మెకానికల్ సూపర్వైజర్లతో వరంగల్ రీజియన్ మేనేజర్ డి. విజయభాను రాబోవు మేడారం జాతర 2026 సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లు నడపవలసిన బస్సులు మరియు సిబ్బందికి ప్రయాణికులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని పనులను వేగవంతం చేయాలని దశ దిశా నిర్దేశించారు. సమావేశంలో రీజినల్ మేనేజర్ దర్శనం విజయభాను మాట్లాడుతూ డిపోల వారీగా ఆపరేషన్లకు సంబంధించి పలు సూచనలు చేయడం జరిగింది. మేడారం జాతర2026 జనవరి 25 నుండి ఫిబ్రవరి 1 వ తేదీ వరకు జాతర జరగనుందని జాతరకోసం వచ్చే భక్తుల



సౌకర్యార్థం గత జాతర సందర్భంగా నడిపిన బస్సులు ప్రయాణికుల కొరకు చేసిన ఏర్పాట్లను ఈ జాతరలో నడపవలసిన బస్సులకు సంబంధించిన ఏర్పాట్లు మరియు సిబ్బందికి, ప్రయాణికుల సౌకర్యాల గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జాతరలో అనగా 2024 మేడారం జాతరలో ట్రాఫిక్ జామ్ వలన ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. ఈ ట్రాఫిక్ జామ్ కి కారణం సొంత వాహనాలు విరివిగా రావడమే. ప్రైవేటు వాహనాలు నిర్లక్ష్య పూరిత డ్రైవింగ్ వల్ల ట్రాఫిక్ జామ్ జరిగి మహిళలు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. ప్రైవేట్ వాహనాల వల్ల జాతర సమయంలో ప్రమాదాలు కూడా జరిగాయి. కావున అమ్మవార్లను దర్శించుకోవడానికి మేడారం వచ్చే భక్తులందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని కోరడం జరిగింది. ఆర్టీసీ బస్సులలో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పథకం వర్తిస్తుందని తెలపడం జరిగింది. మరియు అధికారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం గురించి ప్రయాణికులు అందరికీ తెలియజేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా శీతాకాలంలో డ్రైవర్లు డ్రైవింగ్ చేయనప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వారి ఆరోగ్య పరిరక్షణ చర్యలపై ఒక కరపత్రాన్ని రీజనల్ మేనేజర్ చేతుల మీదుగా విడుదల చేసి డిపోలన్నిటికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్(ఎం) పి. మహేష్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఓ) కేశరాజు భానుకిరణ్, అకౌంట్స్ ఆఫీసర్ ఏ. రవీందర్, ఆర్టీసీ డిస్పెన్సరీ, అన్ని డిపోల డిపో మేనేజర్లు, ట్రాఫిక్ సూపర్వైజర్లు మరియు మెకానికల్ సూపర్వైజర్లు పాల్గొనడం జరిగింది.




# పూలే చిత్రపటానికి,విగ్రహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే , కుడా చైర్మన్

నవంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



మహాత్మా జ్యోతి భా పూలే వర్ధంతి పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరియు ములుగు రోడ్డు లో పూలే చిత్రపటానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ పూలే చూపిన సమానత్వం, న్యాయం, విద్యా హక్కుల మార్గం నేటికీ సమకాలీనమేనని చెప్పారు. సమాజం ముందుకు వెళ్లాలంటే విద్యే ఏకైక సాధనమని పూలే ఇచ్చిన సందేశాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. పూలే సిద్ధాంతాలు అందరికీ ప్రేరణగా ఉండాలని, ఆ విలువలను ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బలపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి. ఈ.వి. శ్రీనివాస్ రావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన తొట్ల.రాజుయాదవ్

నవంబర్28(ప్రభాతవార్త)కాజీపేట్‌మండల్



62 డివిజన్ లోని సోమిడి నగరం చెందిన జక్కుల.మల్లేష్ యాదవ్ కుమారుడు జక్కుల.రవియాదవ్,అనారోగ్యంతో మరణించగ వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ ప్రధాకార్యదర్శి,తొట్ల.రాజు యాదవ్ ఈ కార్యక్రమంలో, దాడబోయిన. వెంకటేశ్వర్లు, పెనుకుల. వినయ్, జిట్ట.సంటి, గౌతమ్,అంకుష్,సాయికుమార్,పాల్గొన్నారు.

# నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

నవంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



నేడు అనగా శనివారం ది. 29.11. 2025 న టిజిఎస్. ఆర్టిసి వరంగల్ 1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం డయల్ యువర్ డి ఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ పుప్పాల అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 ఫోన్ నెంబర్ కు సంప్రదించవలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల తదితర రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ పుప్పాల అర్పిత గారు ఒక ప్రకటనలో కోరారు.

# ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్దాలి

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వరంగల్ సిటీ నవంబర్ 28 ప్రభాతవార్త



బాల సముద్రం మార్కెట్ నుపర్యావరణ హిత మార్కెట్ గా తీర్చిదిద్దాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు. హన్మకొండలోని బాల సముద్రం (ఎల్ ఐ సి)మార్కెట్ లో శుక్రవారం బల్దియా శానిటేషన్ విభాగం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో నగర మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బాల సముద్రం మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఇందుకోసం మార్కెట్ లో వ్యాపారాలు నిర్వహించుకునే ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా సహకరించాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అనేక రకాల అనర్థాలకు కారణ భూతం అవుతుందని అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసి పోకుండా రసాయనాలను విడుదల చేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని అన్నారు. తద్వారా కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని అందువల్ల ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలని, తారతమ్యాలు లేకుండా మార్కెట్ లో కూరగాయలు కొనుగోలు చేయడానికి అన్ని వర్గాల వయసుల వారు వస్తారని అన్నారు. కూరగాయల వ్యాపారాలు నిర్వహించేవారు తమ వద్దకు కొనుగోళ్లకు వచ్చే ప్రజలకు ప్లాస్టిక్ గురించి అవగాహన కల్పించాలన్నారు. మన జీవన సరళి మార్చుకోవడం లో భాగం గా పర్యావరణాన్ని సంరక్షి ంచి భావి తరాలకు కాలుష్య రహిత జీవనాన్ని పొందేలా చూడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ రవి కుమార్ డిఈ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఎదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎం.ఎల్.ఎ ప్రకాష్ రెడ్డి

గీసు గొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలోని "ఎలుకుర్తి గ్రామం"లో శుక్రవారం నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంఖిలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. వారు మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష ్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

సంగెం, నవంబర్ 28, ప్రభాతవార్త



సంగెం మండల పరిధిలోని కాట్రపల్లి గ్రామంలో సంఘ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి స్వామి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి గురుస్వాముల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి రావడం స్వామివారి దర్శన భాగ్యం కలగడంతో నేను ఎంతో పునీతుడను అయ్యానని ఆయన పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలు ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని ఆయన అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. ఎమ్మెల్యే తో పాటు వరంగల్ జిల్లా కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులను పొందారు. జిల్లా నాయకులు గన్నోజు శ్రీనివాస చారి, మండల నాయకులు ఇలాసాగరం వెంకటేశ్వర్లు, కందకట్ల నరహరి, మెట్టుపల్లి రమేష్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేష్, జగన్నాథచారి, ఆయా ఆయా గ్రామాల అయ్యప్ప స్వాములు నాంపల్లి రాంబాబు సామి , కందికొండ వెంకన్న స్వామి, బలబద్ర రమేష్ స్వామి , కొన్నికల రమేష్ స్వామి, తదితర అయ్యప్ప స్వాములు మహాపడిపూజలో పాల్గొన్నారు.

## మద్యపాన రహిత సమాజానికి కృషి చేయాలి

పర్వతగిరి,నవంబర్ 28, ప్రభాతవార్త




మద్యపానం ఎంతో ప్రమాదకరమని ఇది జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని,యువత,విద్యార్థులు మద్యపానరహిత సమాజం కోసం కృషి చేయాలని పర్వతగిరి మోడల్ స్కూల్, కళాశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు.శుక్రవారం మద్యం వినియోగం ప్రమాదమని తెలుపుతూ వీధి నాటక ప్రదర్శన చేపట్టారు.మద్యం సేవనంతో వ్యక్తికి,కుటుంబానికి కలిగే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేసేందుకు శనివారం గ్రామ చౌరస్తాలో వీధి నాటకంగా మైం ప్రదర్శన నిర్వహించారు.గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఈ సందేశాత్మక కార్యక్రమాన్ని వీక్షి ంచారు.ప్రదర్శనలో మద్యం కారణంగా వ్యక్తి ఆరోగ్యం దెబ్బతినడం,కుటుంబ శాంతి చెదరటం,ఆర్థిక నష్టం,పిల్లల భవిష్యత్తు పాడవడం వంటి విషయాలను హృదయాన్ని తాకే విధంగా చూపించారు.మద్యం వ్యసనం వల్ల వచ్చే కుటుంబ కలహాలు, సామాజిక అవమానాలు, నేరాలు వంటి అంశాలను ప్రతిబింబించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ,యువత మద్యం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,సమాజం ఆరోగ్యకరమైన జీవనానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనకు గ్రామ ప్రజలు,ఉపాధ్యాయులు విశేష అభినందనలు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో నామినేషన్ దాఖలు

పర్వతగిరి,నవంబర్ 28,ప్రభాతవార్త

ఎలాంటి అవాంతరాలు,అల్లర్లకు తావు లేకుండా పర్వతగిరి మండల కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు శుక్రవారం నామినేషన్లు దాఖలు అయ్యాయి.పర్వతగిరి మండలంలోని 33 గ్రామ పంచాయతీ లలో సర్పంచ్,వార్డ్ సభ్యుల ఎన్నిక కొరకు గాను సర్పంచ్ 42,వార్డ్ సభ్యులకు 65 నామినేషన్లు దాఖలైనవి. ఈ కేంద్రాన్ని డిసిపి అంకిత్ కుమార్, మామునూరు ఏసిపి ఎన్ వెంకటేష్,పర్వతగిరి సీఐ బి రాజగోపాల్ లు సందర్శించారు.






## నామినేషన్ల ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్

గీసుగొండ నవంబర్ 28 ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడుదలగా నిర్వహించడం తెలిసిన విషయమే. అందులో భాగంగా గీసుకొండ మండలము లోని ఏడు క్లస్టర్లలో "కొనాయమాకుల, జెడ్ పి ఎస్ ఎస్ గీసిగొండ "లో చేసిన ఏర్పాట్లను వరంగల్ కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,సీఈఓ రామ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. నామినేషన్లు వేసే అభ్యర్థులకు సరియైన సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మనపై ఉన్నదని కలెక్టర్ మండల అధికారులకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా మండలములో ఎలక్షన్లు సజావుగా జరగడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఖిఎం ఆర్ ఓ ఖి ఎండి. రియాజుద్దీన్ , ఎంపీడీవో. వి. కృష్ణవేణి, ఎంపీవో. పాక శ్రీనివాస్ . సబ్ ఇన్స్పెక్టర్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఘనంగా ఆచార్య చందా కాంతయ్య జన్మదిన వేడుకలు

వరంగల్ సిటీ నవంబర్ 28 ప్రభాతవార్త

నగరంలోని ఏవీవీ జూనియర్ కళాశాలలో ఆచార్య చందా కాంతయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు వందేమాతరం రవీందర్, కళాశాల కార్యదర్శి డా.చందా విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.నాగ బండి నరసింహారావు 80 ఏళ్ల క్రితం పేద విద్యార్థుల కోసం ఈ సంస్థను స్థాపించి సమాజం కోసం పరితపించాడని అన్నారు. విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు అనుక్షణం ఈ సంస్థ సహాయం చేస్తూనే ఉంటుందన్నారు. నగరంలోని పిల్లలందరూ ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరుకున్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు క్రమశిక్షణకు ఏవీవీ మారుపేరన్నారు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ భుజేందర్ రెడ్డి నేటి విద్యార్థులకు కావలసిన తీరులో అనేక విషయాలను క్షుణ్ణంగా వివరిస్తూ అందజేస్తూ నేటి మన విద్యార్థులు రేపటి ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకోవడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ టి.వాసుదేవులు ఏ పేద విద్యార్థి కళాశాలలో చేరినా ఎంతో శ్రమించి వారికి ఉత్తమమైన విద్యలు అందించుటకు ఆధ్యాపక బృందం నిరంతనం శ్రమిస్తున్నదన్నారు వ్యవస్థాపక జన్మదినోత్సవము సందర్భమున విద్యార్థులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమల శ్రీనివాసరావు, అధ్యాపక అధ్యాపకేతర బృందం పుర ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల బృందం పాల్గొని విజయవంతం చేశారు.



# రైతుల సంక్షేమంకోసమే కొత్త విత్తన చట్టం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన నూతన విత్తన చట్టం – 2025" ముసాయిదాపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన విత్తన చట్టం రైతుల ప్రయోజనాలను కాపాడటమే ప్రధాన లక్ష్యమని, అందిన సూచనల ఆధారంగా ముసాయిదాను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. మార్కెట్లో లభిస్తున్న విత్తనాల నాణ్యతను క్రమబద్ధీకరించడం, రైతులకు గిట్టుబాటు ధరల్లో మంచి విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, నకిలీ విత్తనాలు, నాసిరకం విత్తనాల అమ్మకాన్ని అరికట్టడం, రైతులు నష్టపోకుండా చూడటం, నవకల్పనను ప్రోత్సహించడం, విత్తనాల పరంగా ప్రపంచ రకాలను రైతుల చెంతకు చేర్చే ఉద్దేశంతో విత్తనాల దిగుమతిని సరళతరం చేయడంతో పాటు విత్తనాల సరఫరా వ్యవస్థల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని ప్రవేశపెట్టడం ద్వారా రైతుల హక్కులను కాపాడాలనే అంశాలను బిల్లులో పొందుపరిచారన్నారునూతన విత్తన చట్టం – 2025 ముసాయిదాలోని ప్రధాన నిబంధనలు, రైతుల హక్కులు, విత్తన నాణ్యత నియంత్రణ, నమోదుతప్పనిసరి విధానం, ధర నియంత్రణ, శిక్షా చర్యలు వంటి అంశాలపై విస్తృత చర్చనిర్వహించారు.

**–శిక్షలు / కఠినచర్యలు..:**

చిన్నపాటి ఉల్లంఘనలకు రూ.లక్ష వరకు జరిమానా, నకిలీ లేదా నాసిరకం వితనతనాలు, తప్పుడు బ్రాండింగ్, ట్రేసబిలిటీ ఇవ్వకపోవడం వంటి తీవ్రమైన తప్పులకు రూ.పదిలక్షల వరకు జరిమానా. నమోదు చేయని విత్తనాలు విక్రయిస్తే రూ.10లక్షల నుంచి 20లక్షల వరకు జరిమానా తోపాటు మూడేళ్ల జైలు శిక్ష.

**– చట్ట రూపకల్పనకు కారణాలు..:**

నాసిరకం, నకిలీ విత్తనాల సమస్యలను పూర్తిగా నిర్మూలించడం. దేశవ్యాప్తంగా నాణ్యమైన విత్తనాల సరఫరాను బలోపేతం చేయడం. రైతుల హక్కులను చట్టబద్ధం చేసి వారికి రక్షణ కల్పించడం. విత్తన దిగుమతులను సరళీకరించి మంచి విత్తనాలను అందుబాటులోకి తేవడం. విత్తనాల నాణ్యత, లేబులింగ్, ట్రేసబిలిటీ వ్యవస్థలను బలోపేతం చేయడం. పాత విత్తన చట్టం (1966)లోని లోపాలు టీఎఫ్ఎల్ విత్తనాలపై నియంత్రణ లేకపోవడం. విత్తనాల నమోదు తప్పనిసరి కాకపోవడం. నాణ్యత లోపాలు, నకిలీ విత్తనాలకు శిక్షలు చాలా తక్కువగా ఉండటం. ప్యాకెట్‌పై పూర్తి సమాచారం ఉండే నిబంధన స్పష్టంగా లేకపోవడం. రైతులకు నష్టం జరిగినప్పుడు పరిహారం చెల్లింపు నిబంధన లేకపోవడం.

**ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఉమారెడ్డి ,** జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి లు, రైతులు, ఎప్‌పీఓఎస్ సభ్యులు, విత్తన డీలర్లు, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జీఓఎస్) ప్రతినిధులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల కోలాహలం

## - ప్రారంభమైన నామినేషన్ల పర్వం

## - రహస్య మంతనాల్లో నాయకులు బిజీ బిజీ

*రఘునాథపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీలలో ఓట్ల పండుగ మొదలు కావడంతో గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది. గత రెండు సంవత్సరాలుగా ఎదురు చూసిన పంచాయతీ పోరు ప్రారంభం కావడంతో ఆశావాదంలో ఉత్కంఠ మొదలైంది. శుక్రవారం మండలంలో 36 గ్రామపంచాయతీలలో మొదటి రోజు సర్పంచ్లకు 35నామినేషన్లు దాఖలు కాగా వార్డు సభ్యులకు ఎనిమిది నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రెండవ రోజు సర్పంచ్‌కు 44 వార్డు సభ్యులకు 47నామినేషన్ దాఖలు చేశారు. దీంతో గ్రామాలలో ఒక్కసారిగా ఉత్కంఠ పోరు మొదలు కావడంతో ఆశా వాహులను బుజ్జగించే ప్రయత్నాల్లో నాయకులు రహస్య మంతనాలు చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పోటీ తీవ్రంగా ఉంది. ముఖ్యంగా జనరల్ స్థానాల్లో అన్ని పార్టీల అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తామంటే తాము సర్పంచ్ అభ్యర్థికి పోటీ చేస్తామని మంతనాలు జరుపుకున్నట్లు సమాచారం. దీంతో ఎవరిని బుజ్జగించాలో పార్టీలకు అర్థం కావడం లేదు. అధికార పార్టీలో పోటీ కోసం ముగ్గురు నలుగురు అభ్యర్థులు కసరత్తు చేస్తున్నారు. దీంతో అభ్యర్థులను ఎంపీక చేయడం పార్టీ అధిష్టానానికి కత్తి మీద సాములా తయారైంది. గ్రామాలలో పంచాయతీ పోరు మొదలు కోవడంతో మరోసారి పండుగ వాతావరణం కనిపిస్తుంది.



# పడమటి గూడెం వద్దు.. నిడిగొండ ముద్దు..

*రఘునాథపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త :*

పడమటిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తూర్పుగూడెంను తిరిగి నిడిగొండ గ్రామ పంచాయతీలో కలపాలని తూర్పుగూడెం ప్రజలు శుక్రవారం అందోళన చేపట్టి నినాదాలు చేశారు. ఈ మేరకు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. 2018 వరకు పడమటిగూడెం, తూర్పుగూడెం నిడిగొండ జీపీ పరిధిలోనే ఉండేవి. 2019లో పడమటిగూడెం. తూర్పుగూడెంను కలిపి పడమటిగూడెం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. దీంతో 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో పడమటిగూడెంకు చెందిన మల్రెడ్డి పద్మను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2019లో తూర్పు, పడమటిగూడెం ప్రజల ఒప్పందం ప్రకారం. ఈ సారి పంచాయతీ ఎన్నికలలో తూర్పుగూడెంకు చెందిన వారిని సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి. కానీ అందుకు విరుద్ధంగా పడమటిగూడెం వాసులు ఈసారి కూడా వారే సర్పంచ్‌గా నామినేషన్ వేయడంతో రెండు గూడెం వాసుల మధ్య సర్పంచ్ పదవి విషయంలో వివాదం చోటు చేసుకుంది. దీంతో తూర్పుగూడెం వాసులంతా ఏకమై ఇక నుంచి మేము పడమటిగూడెం జీపీ పరిధిలో ఉండే ప్రసక్తే లేదని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తిరిగి తూర్పుగూడెంను నిడిగొండ జీపీలోనే కలపాలని నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు నుండి ఒక్క పైసా కూడా తూర్పుగూడెంకు ఖర్చు చేయలేదని ఆరోపించారు. అప్పటి ఒప్పందం ప్రకారం ఈ సారి సర్పంచ్ పదవిని తూర్పుగూడెం వాసులకు కేటాయించకుండా పడమటిగూడెం వాసులు మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికలలో ఓటు హక్కును వి నియోగించుకోకుండ నిరసన వ్యక్తం చేస్తామని తూర్పుగూడెం వాసులు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గాదె సుధాకర్ రెడ్డి, యారువ ప్రభాకర్ రెడ్డి, ఉడుముల రాజారెడ్డి, పోతి రెడ్డి చిన్నపరెడ్డి, కాసు బాలా, కాసు బాబుల్‌రెడ్డి, లింగారెడ్డి, మాథ్యాస్ రెడ్డి, మేకల రాణి, లింగారెడ్డి మరియమ్మ, యారువా రోజమ్మ, కాసు ఫ్రాంచిస్, అమ్మ గోపు ఆరోగ్యమ్మ, గాదె లెల్లీ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



# టి-పోల్ మొబైల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, నవంబరు 28 ప్రభాతవార్త :*



స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌలభ్యంకోసం అందుబాటులోకి తెచ్చిన టీ పోల్ మొబైల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. టీ–పోల్ యాప్ ద్వారా ఓటర్లు తమఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, ఓటరు స్లిప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. అలాగే టియాప్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని కూడా తెలియజేయవచ్చని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు ఎం.పీ.డీ.ఓలకు చేరుతాయని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్లే స్టోర్ నుండి ఈ యాప్‌ను లింక్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన డీసీపీ

*రఘునాథపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త :*

తొలి దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం గురువారం నుండి ప్రారంభం కావడంతో శుక్రవారం జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ రఘునాథపల్లి మండలకేంద్రంతో



పాటు కంచనపల్లి గ్రామంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా డీసీపీ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై సంబంధించిన పోలీస్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ సంబంధించి రెవెన్యూ, పోలీసు అధికారులు సిబ్బంది, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలపై పలు సూచనలు చేయడంతో పాటు, స్వీకరణ కేంద్రాల్లో భద్రతాపరంగా పోలీసులు పగడ్బంది ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అధికారులు ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ డి. నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

*బచ్చన్నపేట, నవంబరు 28 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన కొయ్యడ శ్రీనివాస్, మడిపల్లి కృష్ణ, నారాయణపురం గ్రామానికి చెందిన పరిదె బిమేష్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

నర్సంపేట, నవంబర్ 28,ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన 135వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి మహనీయులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన ఎన్నో హక్కులను నేటి పాలకులు మెజార్టీ ప్రజలకు దక్కకుండా చేస్తున్నారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, పట్టనీకరణకు పాలకుల దోపిడి తోడై ప్రజల మధ్య మరింత అసమానతలు పెరిగిపోతున్నాయి. ఇలాంటి తరుణంలో అనగారిన వర్గాలు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, పని విధానం ఆయుధంగా చేసుకొని ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు , అధర్మానికి మారుపేరైన మనుధర్మ శాస్త్రంతో దేశ మూలవాసులను విద్యకు, ఆస్తికి, అధికారానికి, ఆత్మగౌరవానికి దూరం చేసిన చరిత్రను 180 ఏండ్ల క్రితమే అధ్యయనం చేసి బహుజనుల



ఐక్యత కోసం రక్త సంబంధాల చరిత్రను, అభివృద్ధి కోసం విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పి ఆచారణాత్మక ఉద్యమం చేసిన పూలే సిద్ధాంత అవసరాన్ని బహుజన వర్గాలు గుర్తించాల్సిన అవసరముందన్నారు, మహనీయులు జ్యోతిబాపూలే ఆనాటి కాలంలోనే మహిళల విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని, అంటరానితనం,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని,గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారుఅతి చిన్న వయసులోనే సావిత్రిబాయి పూలేని వివాహమాడి చదువు నేర్పి, దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని అన్నారు , మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి గురువుగా ఉంటూ కులవివక్షత, అంటరానితనం పై అనేక ఉద్యమాలు నడిపారని, మహిళలకు చదువుకునే హక్కు ఓటు హక్కు సమానత్వం కోసం పోరాడిన ఉన్నతమైన వ్యక్తి జ్యోతిరావు బా పూలే అని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు, భారతదేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగం, కార్మిక హక్కులు, ప్రమాదంలో పడ్డాయని, భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచి,కులాల మధ్య, మతాల మధ్య బిజెపి ప్రభుత్వం చిచ్చు పెడుతూ, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని, బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహాత్మా జ్యోతిబాపూలే స్పూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట అనిల్, బిట్ర స్వప్న ,ఉదయగిరి నాగమణి, సరిత, యాక లక్ష్మి ,ఎ. సంతోష్, రవి, ఎల్ల శివకుమార్, ఐటిపాముల వెంకన్న, వీరన్న, ప్రశాంత్, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.




## బీసీలకు రిజర్వేషన్ కల్పించని కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

-పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



స్థానిక గ్రామపంచాయతీ ఎలక్షన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకటించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లో బీసీలు ఐక్యమై తగిన గుణపాఠం చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాటలు నిలబెట్టుకోకుండా ఎన్నికలకు సిద్ధమైన కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో ఉన్న అన్ని వర్గాల కులాల ఓటర్లు కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా ఎన్నికల్లో గుణ పాఠం చెపితేనే తగిన బుద్ది చెప్పినట్టు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరు స్వామి, మాజీ కౌన్సిలర్ బండి రమేష్, మండల శ్రీనివాస్, నాగశెట్టి ప్రసాద్, పెండెం వెంకటేశ్వర్లు, పెండ్యాల యాదగిరి, దేవుడు సదానందం, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీ నారాయణ, పాలడుగుల రమేష్, మద్దెల సాంబయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మాదన్నపేట రూ.10 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన మత్స్య సహకార సంఘం నూతన భవనాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్,పిఎసి సిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి,పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్స్ తిరుపతి, నియోజకవర్గ నాయకులు ముదిరాజ్ కుల సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ పై ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



ఆర్టీసీ నర్సంపేట డిపోలో అగ్ని మాపాక కేంద్రం నుండి డిపోలో గాని లేదా ఆయిల్ బంక్ వద్ద ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డిపో ఉద్యోగులకు డెమో నిర్వహించారు. డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ,ఎ, నర్సంపేట ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అయూబ్ , డిపో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన బాలాజీ విద్యార్థులు

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ అక్షర ధా స్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థులు శుక్రవారం ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా అంగడి సెంటర్లో గల కూరగాయల మార్కెట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్లో విక్రయిస్తున్న పలు రకాల కూరగాయలను చూస్తూ వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవన విధానంలో తప్పనిసరిగా కూరగాయలు ఉపయోగించు కోవాలన్నారు ప్రతిరోజు కూరగాయలు తినడం ఎంతో ప్రయోజకరమన్నారు.దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి కూరగాయలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఊరగాయలలో ఫైబర్ అధికంగా కేలరీలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి గురించి తెలుసుకోవడంతో పాటు మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న తీరు ప్రతి ఒక్క కూరగాయల యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుసుకున్నారు. బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపల్ అక్షరధా స్కూల్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 5న నర్సంపేటకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి

-సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట,నవంబర్ 28,ప్రభాతవార్త



వచ్చే నెల 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేటకు వస్తున్నందున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం సాయంత్రం సభాస్థలాన్ని పరిశీలించారు.పట్టణంలోని పాకాల రోడ్డులో గల మెడికల్ కళాశాల ముందు స్థలాన్ని అదేవిధంగా ఇదే రోడ్డులో ఉన్న మరో స్థలాన్ని పరిశీలించారు.ఆయన వెంట స్థానిక ఆర్డీవో ఉమారాణి,స్థానిక తాసిల్దార్ రవిచందర్‌తోపాటు పీసీసీ సభ్యులు పెండెం రామానంద్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు,రైతు విభాగం జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,ఏసీపీ రవీందర్ రెడ్డి,సిఐలు రఘుపతి రెడ్డి,సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులు ఆర్థిక పరిపుష్టిని సాధించాలి

-మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

నర్సంపేట,నవంబర్ 28, ప్రభాతవార్త

ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. నర్సంపేట పట్టణ సమీపంలోని మాదన్నపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవనం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో మాదన్నపేట కుల పెద్దమనిషి గిరబోయిన రాజేందర్ ముదిరాజ్, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్స్ ల ఆహ్వానం మేరకు పులి దేవేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ముదిరాజ్ పెద్దలు,మహిళలు, పులి దేవేందర్ ముదిరాజ్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ముదిరాజులు ఆర్థికంగా బలోపేతం కావాలని,అలాగే ముదిరాజ్ ఫంక్షన్ హాల్ నించుకోవాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ మహిళలు సైతం అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ముదిరాజ్ యువత చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదన్నపేటలో ముదిరాజ్ పెద్దలు అందరూ కలిసి కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడం అభినందనీయమని అన్నారు. ముదిరాజులు సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాడాలని అందుకు మెపా ఎల్లప్పుడూ జాతి బిడ్డల వెంట నడుస్తుందని అన్నారు. విద్య, ఉద్యోగం, సాధికారిక లక్ష్యంగా ముందుకెళ్తున్న మెపా కు గ్రామీణ ప్రాంతాల్లోని ముదిరాజులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెపా నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, గౌరబోయిన రాజేందర్,దండు రవి,మారపాక నర్సయ్య, బిక్షపతి,జినుకల నర్సయ్య, దండు రామ నర్సు, రమేష్, మారపాక రమేష్, తెప్ప చిరంజీవి, దొంతరబ్లిన రమేష్, పోలబోయిన్ నూతన్ కుమార్, మారపాక కోమల, గిరబోయిన సంధ్య, కవిత ముదిరాజ్ ,లతో మాదన్నపేట, ముత్తోజీ పేట, ఇటుకాలపల్లి, నాగుర్ల పల్లె లోని ముదిరాజ్ లతో పాటి 300 మంది మహిళలు పాల్గొన్నారు.



# నష్టపరిహారం చెల్లించడంలో సింగరేణి సంస్థ కాలయాపన

**ఆందోళన చేపట్టి ఓసీ 2ను ముట్టడించిన బాధితులు**

**బాధితులకు మద్దతు తెలిపిన జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్**



భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆకుదారి వాడ, ఫకీర్ గడ్డ, హనుమాన్ నగర్, మదీనా నగర్, శాంతినగర్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో సింగరేణి సంస్థ పూర్తిగా విఫలమైందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం సింగరేణి సంస్థ భూ నిర్వాసితులు నష్టపరిహారం చెల్లించాలంటూ ఓసీ 2 ప్రాజెక్టును ముట్టడించి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ భూ నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సింగరేణి సంస్థ చైర్మన్ తో మాట్లాడి భూ నిర్వాసితులకు రూ. 25 కోట్లు మంజూరు చేయించారని, ఇంతవరకు ఆ డబ్బులను భూ నిర్వాసితులకు ఇవ్వక పోవడం దారుణమన్నారు. పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మూడు నెలల్లో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడం జరిగిందని, వాటిని ఇంతవరకు చెల్లించకపోవడంతో భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుంటే ఓసీ 2ను అడ్డుకుంటామని, నిరవధిక సమ్మెను చేపడుతామని బుర్ర రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బుర్ర మనోజ్, బుర్ర వేణు, బుర్ర రాజయ్య, విశాల్, తిరుపతి నాయక్, భీమనపల్లి మహేందర్, విస్లావత్ సమ్మయ్య, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.




## అడ్డొచ్చిన అష్టమి...!

**నామినేషన్లు వేసేందుకు వెనుకాడిన అభ్యర్థులు**

రేగొండ,ప్రభాతవార్త నవంబర్ 28 :

శాస్త్ర విజ్ఞానంలో ఎంతో ముందుకు పోతున్న ఈ రోజుల్లో ఇంకా మూఢనమ్మకాలు బారిన పడుతున్నారు ప్రజలు. మామూలు ప్రజల్లోనే కాక రాజకీయ నేతల్లో కూడా ఇలాంటి మూఢనమ్మకాలు ఇంకా కొనసాగుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా పోటీ చేసే అభ్యర్థులు శుక్రవారం అష్టమి అని నక్షత్రవారం వేయడానికి వెనకాడారు. రెండవ రోజు నామినేషన్ల ప్రక్రియ మండలంలో ఒకటి, రెండు తప్ప ఎక్కువ మొత్తంలో నామినేషన్లు పడలేదు. అభ్యర్థులంతా శనివారం నవమి రోజున మంచిగుంది నామినేషన్లు వేస్తామని చెప్పున్నారు. పూజారుల దగ్గరకు వెళ్లి పూజలు చేయించుకుని నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. అష్టమి నామినేషన్లకు అడ్డొచ్చిందని పలువురు చర్చించుకుంటున్నారు. శనివారం నామినేషన్ల చివరి రోజు కావడంతో ఎక్కువ మొత్తంలో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. గోరి కొత్తపల్లి, రేగొండ మండలంలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు అష్ట, నవమి లను చూసుకొని నామినేషన్లు వేస్తున్నారు.

## నామినేషన్ల సెంటర్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

రేగొండ నవంబర్ 28 ప్రభాతవార్త:



రేగొండ ఉమ్మడి మండలంలోని గూడేపల్లి, దమ్మన్నపేట, రేగొండ, గోరుకొత్తపల్లి గ్రామాలలోని నామినేషన్ల సెంటర్లను శుక్రవారం జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ పరిశీలించారు. అనంతరం రేగొండ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో నామినేషన్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రూపిరెడ్డి పల్లి వద్ద పోలీస్ చెక్పోస్టును ను ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట గణపురం సిఐ కరుణాకర్ రావు, రేగొండ ఎస్సైలు కే రాజేష్, త్రిలోక్ నాథ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మొగుళ్ళపల్లిలో రెండవ రోజు కొనసాగిన నామినేషన్ లు

**సర్పంచ్ నామినేషన్ లు 20వార్డు సభ్యులు 67**

చిట్యాల, (మొగుళ్లపల్లి) నవంబర్ 28 ప్రభాతవార్త :

మొగులపల్లి మండలంలో రెండవ రోజు శుక్రవారం నామినేషన్ లు ఊపు అందుకున్నాయి. మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం నామినేషన్ ను స్వీకరిస్తున్నారు. ఇప్పటికే అధికారులు నామినేషన్ ల దరఖాస్తుల ప్రక్రియ కోసం గ్రామాలను ఏడు క్లస్టర్లుగా విభజించి నామినేషన్ లు స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. రెండవ రోజు సర్పంచ్ లకు సంబంధించి అభ్యర్థుల నుండి 20 నామినేషన్ లు స్వీకరించినట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. అలాగే వార్డు సభ్యులకు గాను అభ్యర్థుల నుండి 68 నామినేషన్ లు దాఖలు అయినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య ముదిరాజ్ పర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.



## విద్యార్థులకు క్రమశిక్షణ మొదటి మెట్టు

**మహాముత్తారం తహసిల్దార్ దండు శ్రీనివాస్**

మహాముత్తారం, నవంబర్ 28, ప్రభాతవార్త



మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టైలు, బెల్టులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహసిల్దార్ దండు శ్రీనివాస్ మాట్లాడుతూ..విద్యార్థులు మొదటగా క్రమశిక్షణ అనే అలవర్చుకోవాలని, క్రమశిక్షణను అలవాటు చేసుకున్న వారు ఒక మెట్టు పైకి ఎదిగినట్టేనని, ఆ మెట్టే భావితరాలకు పునాది అవుతుందని అన్నారు. అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి మండల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అలాగే ప్రాథమిక పాఠశాల మహా ముత్తారం పాఠశాలను మోడల్ పాఠశాలలుగా ఎంపిక చేసేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు అన్నారు. ఇట్టి విషయంలో మండల విద్యాశాఖ అధికారి మండల రవీందర్ రెడ్డికి పాఠశాల తరపున విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు టై బెల్టులో ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ అధ్యక్షత వహించగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు లొడియా ప్రకాష్, హట్కర్ దేవ్ సింగ్, జాటోత్ రామ్ సింగ్, భూక్యా మంజుల, కే జ్యోతి, సిహెచ్ రఘుపతి రెడ్డి, జయ మధుకర్ రావులు పాల్గొన్నారు.

## సివిల్ ఆస్పత్రిలో గైనిక్ వైద్య సేవలు

**వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కావ్య**

చిట్యాల, నవంబర్ 28 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో స్త్రీల సమస్యలకు సంబంధించిన వైద్యురాలు డాక్టర్ కావ్య విధుల్లో చేరారు. ఇంతకాలం ఇక్కడ గైనిక్ వైద్యురాలు లేక స్త్రీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొని, ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు గైనిక్ వైద్య సేవలు పై ప్రత్యేక దృష్టి సారించి, ఆసుపత్రిలో వైద్య సేవల కోసం వైద్యురాలిని కేటాయించారు. ఈ మేరకు శుక్రవారం విధుల్లో చేరి వైద్య సేవలను అందిస్తున్నారు. దీంతో మండల ప్రజలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, జిల్లా కలెక్టర్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## పదిమంది రౌడీషీటర్ల బైండోవర్

చిట్యాల, (మొగుళ్ళపల్లి) నవంబర్ 28 ప్రభాతవార్త:

మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సి పేట, పాత ఇస్సి పేట గ్రామాలకు చెందిన పదిమంది రౌడీషీటర్లను తాహ సిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకొని తహసిల్దార్ సునీత ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## రెండో రోజు కొనసాగిన నామినేషన్లు

రేగొండ నవంబర్ 27 ప్రభాతవార్త :



ప్రజలు సర్పంచ్ ఎన్నికల నామినేషన్లు రెండో రోజు కొనసాగాయి. రేగొండ, గోరుకొత్తపల్లి మండలాలలో తక్కువ సంఖ్యలో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలాలు చేశారు. రేగొండ మండలంలో 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు తెలిపారు. గోరి కొత్తపల్లి మండలంలో 13 మంది సర్పంచ్ అభ్యర్థిలు నామినేషన్ వేసినట్లు ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు.

## క్రిమిసంహారక మందు తాగి వృద్ధుడి మృతి

చిట్యాల (మొగుళ్లపల్లి) నవంబర్ 28 ప్రభాతవార్త:

మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన శ్రీరామ్ రాజీరు (68) అనే వృద్ధుడు క్రిమిసంహారక మందు తాగి శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. గ్రామానికి చెందిన రాజీర్ తన భార్య గత నాలుగేళ్ల క్రితం మృతి చెందింది. ఈ క్రమంలో ఒంటరిగా ఉంటూ రాజీరు జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. మానసిక వేదనకు గురైన రాజీరు ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం చిట్యాల సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## పూలే ఆశయాలతో ముందుకు సాగాలి

మహబూబాబాద్ టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలతో నేటి యువత ముందుకు సాగాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను ప్రశ్నించి అనేక పాఠశాలలను ఏర్పాటు చేసి విద్య అనే ఆయుధాన్ని అందించిన మహనీయులు పూలే అని కొనియాడారు. తన సతీమణితో పాఠశాలను ఏర్పాటు చేసి మహిళలకు విద్య అవసరాన్ని తెలియజేసి సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది భాగ్యలక్ష్మి, శ్రావణ్‌కుమార్, లక్ష్మి, రవి, పూర్ణిమ, సత్యనారాయణ, కళావతి విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం

మహబూబాబాద్ టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:



సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు బ్రతిమిలాడితే పరిష్కరించబడవని, ఉద్యమాల ద్వారానే పరిష్కారం అవుతాయన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రధాన సమస్యలైన పండిట్, పిఈటిల అప్‌గ్రేడేషన్, సిఆర్‌టి లకు మినిమం టైం స్కేల్, ఉద్యోగ ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థులకు సరైన పోషకాహారం అందించడం తదితర సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 12,13తేదీల్లో రాష్ట్రంలోని అన్ని గిరిజన పాఠశాలల వద్ద మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించామని, ఎన్నికల కోడ్ దృష్ట్యా ఈ నెల 26న డిసెంబర్ 12న తలపెట్టిన నిరసన కార్యక్రమాలను వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిక్షపతి, బాలాజీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్‌మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

**-ఎస్పై సాయికుమార్**

గార్ల, నవంబర్28, ప్రభాతవార్త:



సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రేచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని గార్ల ఎస్సై సాయికుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్సై మాట్లాడుతూ ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వాట్సప్ గ్రూపుల్లో ఇలాంటి పోస్టులు షేర్ చేస్తే గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యునిగా పరిగణిస్తామన్నారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు అన్ని గ్రామాల వాట్సప్ గ్రూపుల్లో ఉంటూ ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనుచిత పోస్టులు ఫార్వర్డ్ చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## పూలే ఆశయాలను పాటించడమే నిజమైన నివాళి

బయ్యారం, నవంబర్28, ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను అనుసరించినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పెద్దినేని వెంకటేశ్వరరావు అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత అంబేద్కర్‌కి గురువులా వ్యవహరించిన జ్యోతిబాపూలే మూఢ నమ్మకాలను పారద్రోలి మహిళలు చదువుకుంటనే కుటుంబం, దేశం అభివృద్ధి మార్గంలో పయనిస్తుందని అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయులు అని కొనియాడారు. తన సతీమణిని ఉపాధ్యాయురాలిగి నియమించి అనేక పాఠశాలలను స్థాపించి దేశంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేశారన్నారు. వారి ఆశయాలను కొనసాగించడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పెద్దినేని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలేకు నివాళులు

గార్ల, నవంబర్28, ప్రభాతవార్త:



గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కీర్తించారు. తాళ్లపల్లి కృష్ణగౌడ్, కిషన్, యాకుబ్‌పాషా, చాంద్ మాల్, కుమార్, భీముడు, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ఏది భరోసా..!

**-వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కో కన్వీనర్ సుమన్‌రెడ్డి**

బయ్యారం, నవంబర్28, ప్రభాతవార్త:



పాత్రికేయులుగా పనిచేస్తున్న వారికి సామాజిక పెన్షన్ల మాదిరిగా పెన్షన్ సదుపాయం కల్పించాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా కోకన్వీనర్ సంకపల్లి సుమన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సుమన్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేరుపొందిన తెలంగాణ రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమాన్ని మాత్రం పక్కన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అక్షరాన్ని నమ్ముకున్న వేలాదిమంది పాత్రికేయుల ఆర్థిక పరిస్థితి అసంఘటిత కార్మికుల కంటే తీసికట్టుగా తయారైందన్నారు. దేశంలో 19రాష్ట్రాల్లో 60ఏళ్ల పైబడిన పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నారని తెలంగాణలో పాత్రికేయులు మాత్రం పెన్షన్‌కు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో వందలకోట్ల నిధులతో లక్షల మందికి సామాజిక పెన్షన్లు అందజేసునతన్నాయని, అరకొర ఆదాయంతో జీవితాన్ని గడుపుతున్న పాత్రికేయులకు మాత్రం ప్రభుత్వాలు పెన్షన్ అందించడంలో మినమేషాలు లెక్కిస్తున్నాయన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేసి పాత్రికేయులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి

భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 10 వార్డు 1000 క్వార్టర్స్ వాస్తవ్యులు, సింగరేణి ఉద్యోగి కొండి కుమార స్వామి, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి వెలగందుల శంకరయ్య భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.




## సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తి ప్రధాత పూలే

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్, నవంబర్28, ప్రభాతవార్త:



సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తిప్రధాత మహాత్మ జ్యోతిబాపూలే అని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. పూలే 135వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం తమ జీవితాంతం కృషిచేసిన మహనీయులు పూలే అని కొనియాడారు. మూఢనమ్మకాలకు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన పూలే దంపతుల కృషి అనిర్వచనీయమన్నారు. స్త్రీ అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని బాలికల విద్య కోసం తన సతీమణి సావిత్రిబాయిపూలేకు చదువు నేర్పించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది ప్రత్యేక పాఠశాలలు స్థాపించిన విద్యా ప్రధాత పూలే అని కీర్తించారు. వారి ఆశయాలను కొనసాగించడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అనంతరం పూలే, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఫిరోజ్ గణేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు కుర్ర మహేష్, విద్యార్థి సంఘం నాయకులు పోలెపాక వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా పోటీకై అంగన్వాడి టీచర్ పోస్టుకు రాజీనామ

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్28, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీకై మహబూబాబాద్ మండలం పర్వతగిరి సెక్టార్ సోమ్లతండాకు చెందిన అంగన్వాడి టీచర్ భూక్య కౌసల్య అంగన్వాడి టీచర్ పదవికి రాజీనామ చేసింది. ఈ మేరకు శుక్రవారం తన రాజీనామ పత్రాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌కు అందజేశారు.

## దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు

మహబూబాబాద్ టౌన్, నవంబర్28, ప్రభాతవార్త:

దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 29న స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమశాఖ అధికారిణి సబిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రన్నింగ్, షాట్‌పుట్, చెస్, క్యారం, జావెలిన్‌త్రో పోటీలను బాల బాలికలకు విడివిడగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఆయా క్రీడల్లో మొదటిస్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 8978698912 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## రెండవ రోజు కొనసాగిన నామినేషన్‌ల దాఖలు

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రెండవ రోజు జిల్లా వ్యాప్తంగా 161సర్పంచ్ స్థానాలకు, 198వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్‌లు దాఖలైయ్యాయి. మహబూబాబాద్ మండలంలో 35సర్పంచ్ స్థానాలకు, 32వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్‌లు దాఖలైయ్యాయి.

# మండలంలో నమోదైన నామినేషన్‌లు

## 8 గ్రామపంచాయతీలో నమోదుకానీ నామినేషన్లు

నెల్లికుదురు,నవంబర్ 28,ప్రభాతవార్త

మండలంలోని 31గ్రామపంచాయతీలకు గాను 8 గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌కి,వార్డు సభ్యులకు నామినేషన్లు పడలేదు.మిగితా 23గ్రామపంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులకు 65,వార్డు సభ్యులకు 57 నామినేషన్లు నమోదైయ్యాయి.వాటిలో నెల్లికుదురు నామినేషన్ క్లస్టర్‌లో (1) నెల్లికుదురు గ్రామపంచాయతీకి సర్పంచ్ 3,వార్డు సభ్యులకు 1 (2) బ్రాహ్మణకొత్తపల్లి గ్రామపంచాయతీకి సర్పంచ్ 1,వార్డు సభ్యులకు 0 (3)



రామనప్పగూడెం గ్రామపంచాయతీకి సర్పంచ్ 3,వార్డు సభ్యులకు 1 ఎర్రబెల్లిగూడెం నామినేషన్ క్లస్టర్‌లో (1) ఎర్రబెల్లిగూడెం గ్రామపంచాయతీకి సర్పంచ్ 4,వార్డు సభ్యులకు 3 (2) కాచికల్ గ్రామపంచాయతీకి సర్పంచ్ 0,వార్డు సభ్యులకు 0 (3) బడితండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 1,వార్డు సభ్యులకు 0 మేచరాజుపల్లి నామినేషన్ క్లస్టర్‌లో (1) మేచరాజుపల్లి గ్రామపంచాయతీకి సర్పంచ్ 0,వార్డు సభ్యులకు 0 (2) పెద్దతండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 0,వార్డు సభ్యులకు 0 (3) సౌళ్ళతండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 0,వార్డు సభ్యులకు 0 నైనాల నామినేషన్ క్లస్టర్‌లో నైనాల గ్రామపంచాయతీకి సర్పంచ్ 2,వార్డు సభ్యులకు 0 (2) జామతండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 4,వార్డు సభ్యులకు 5 (3)రత్తిరాం తండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 0,వార్డు సభ్యులకు 0(4)నల్లగుట్టతండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 1,వార్డు సభ్యులకు 0 హనుమాన్‌నగర్ తండ నామినేషన్ క్లస్టర్‌లో (1)హనుమాన్‌నగర్ తండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 2,వార్డు సభ్యులకు 0 (2) రాజులకొత్తపల్లి గ్రామపంచాయతీకి సర్పంచ్ 1,వార్డు సభ్యులకు 0 (3)సీతరాంపురం గ్రామపంచాయతీకి సర్పంచ్ 0,వార్డు సభ్యులకు 0 పార్వతమ్మగూడెం నామినేషన్ క్లస్టర్‌లో (1) పార్వతమ్మగూడెం గ్రామపంచాయతీకి సర్పంచ్ 2,వార్డు సభ్యులకు 3 (2)దుర్గాభవాణి తండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 2,వార్డు సభ్యులకు 0 మునిగలవీడు నామినేషన్ క్లస్టర్‌లో మునిగలవీడు గ్రామపంచాయతీకి సర్పంచ్ 5,వార్డు సభ్యులకు 11 (2)శ్రీరామగిరి గ్రామపంచాయతీకి సర్పంచ్ 3,వార్డు సభ్యులకు 5 (3)మదనతుర్తి గ్రామపంచాయతీకి సర్పంచ్ 0,వార్డు సభ్యులకు 0 నర్సింహులగూడెం నామినే

న్ క్లస్టర్‌లో (1) నర్సింహులగూడెం గ్రామపంచాయతీకి సర్పంచ్ 3,వార్డు సభ్యులకు 8 (2) కాశ్యతండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 3,వార్డు సభ్యులకు 2 (3)బంజర గ్రామపంచాయతీకి సర్పంచ్ 3,వార్డు సభ్యులకు 9 (4)హేమ్లాతండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 0,వార్డు సభ్యులకు 0 వావిలాల నామినేషన్ క్లస్టర్‌లో (1)వావిలాల గ్రామపంచాయతీకి సర్పంచ్ 5,వార్డు సభ్యులకు 1 (2)ఆలేరు గ్రామపంచాయతీకి సర్పంచ్ 5,వార్డు సభ్యులకు 1 (3) బోటిమీదితండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 2,వార్డు సభ్యులకు 4 (4) రాజ్యతండ గ్రామపంచాయతీకి సర్పంచ్ 3,వార్డు సభ్యులకు 0

# మండల విద్యార్థికి రాష్ట్రస్థాయి ఎగ్జిబిట్ ఎంపిక

నెల్లికుదురు,నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని ఆలేరు జడ్పీఎచ్ఎస్ విద్యార్థి యాకుభ్ తయారుచేసిన సైన్సు ఎగ్జిబిట్ జిల్లాస్థాయిలో ప్రదర్శించిగా రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆపాఠశాల ఎచ్ఎం రాందాస్ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...విద్యార్థి యాకుబ్ తయారుచేసిన 'పోర్టబుల్ పోల్డెబుల్ లేడీస్ డ్రెస్స్ చేంజింగ్' జిల్లాస్థాయిలో దాదాపు వందవరకు ప్రదర్శించి ఎగ్జిబిట్లలో 10 ఎగ్జిబిట్లు రాష్ట్రస్థాయికి ఎంపికకాగ,అందులో తమపాఠశాల విద్యార్థి తయారుచేసిన ఎగ్జిబిట్ ఎంపికావడం పట్ల విద్యార్థిని పాటశాల అద్యాపక బృందంతో కలిసి అభినందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# జీపీ ఎన్నికల్లో 44సర్పంచ్ నామినేషన్‌ల దాఖలు

రఘునాథపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రఘునాథపల్లి మండలంలో గురువారం నామినేషన్ ప్రక్రియకు ఏడు క్లస్టర్ల వారీగా అధికారులు ఏర్పాట్లు చేయగా రెండవ రోజు 44 సర్పంచ్ నామినేషన్లు దాఖాలు కాగా, 47 వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు.



అందులో క్లస్టర్ల వారిగా సర్పంచ్ నామినేషన్ల దాఖాలాల వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వరావుపల్లి క్లస్టర్‌లో అశ్వరావు పల్లి-4, యాపల గడ్డ-1, కుసుంబాయి తండా-1, జాఫర్ గూడెం-1, ఖిలాషాపూర్ క్లస్టర్లో కిలాషాపూర్ లో-1, మంగల్‌బండ తండా -1, దాసన్నగూడెం-1, మేకలగట్టు క్లస్టర్లో మేకల గట్టు-4, రామ రాయిని బంగ్లా, గిద్ద బండ తండా-3, మండల గూడెం-2, మాదారం క్లస్టర్ లో మాదారంలో -2, పతేషాపూర్-2, లక్ష్మీతండా -1, రఘునాథపల్లి క్లస్టర్‌లో కుర్చపల్లి-3, కోమల్ల-4, నిడిగొండ క్లస్టర్ నిడికొండ-1, బానాజీ పేట-1, ఎల్లారెడ్డిగూడెం-1, శ్రీమన్నారాయణపురం-2, పడమటి గూడెం-2, కంచనపల్లి క్లస్టర్లో కంచనపల్లి-2, శివాజీనగర్ -1, గబ్బెట-1, కోడూరు-1, కన్నయ్యపల్లి-1, నామినేషన్లు దాఖాలు కాగా, 47 వార్డు మెంబర్‌ల నామినేషన్‌లు దాఖాలు అయినట్టు అధికారులు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీజెండా ఎగరాలి

బచ్చన్నపేట, నవంబరు 28 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలపరిధి గ్రామాల స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నీ స్థానాల్లోను బీఆర్ఎస్ పార్టీ మద్దతు దారులను గెలిపించి గులాబీ జెండా ఎగురవేయాలని, ఆపార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి తెలిపారు. ఖరారు అయిన అభ్యర్థులు ఇటికాలపల్లిలో కొలుగూరి రాములు,



రామచంద్రపూర్‌లో గొలుసుల కనకయ్య , దబగుంటపల్లి లో కొత్త కొంత్తం చంద్రకళ స్వామి, నారాయణపురం కల్లూరి స్రవంతి, నక్క వాని గూడెంలో పోతుల వెంకటేష్ యాదవ్, గోపాల్‌నగర్‌లో పేర బోయిన కళ్యాణి పరుశరాములు, చిన్న రామన్ చర్లలో ఎండి.ఆజామ్, పోచన్నపేట గూడ సిద్ధారెడ్డి, లక్ష్మాపూర్‌లో నూకల కల్పన , లింగంపల్లి మద్దికుంట రాధారెడ్డి, నాగిరెడ్డిపల్లిలో బంగారు రవి, పడమటి కేశవాపూర్‌లో ఎర్రోళ్ల విజయ, మన్నాన్‌పల్లి లో శాకంపల్లి రవీందర్ రెడ్డి, గంగాపూర్‌లో జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, ఆలీం పూర్ పాకాల పద్మ నర్సములు ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నిక కమిటీ నిర్వాహకులు ఇర్రి రమణారెడ్డి, గంగం సతీష్ రెడ్డి, భావండ్ల కృష్ణంరాజు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, కల్లూరి అనీల్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, శిద్ధిరాంరెడ్డి, అజీమ్, పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే

నెల్లికుదురు,నవంబర్ 28,ప్రభాతవా

సమానత్వం, విద్య, సామాజిక న్యాయానికి మహాత్మా జ్యోతిరావు ఫూలే దార్శనికుడని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఇన్చార్జి ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు ప్రభుత్వ జనరల్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్, ఇన్చార్జి ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ లు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కు, మహిళలకు స్వేచ్ఛ, బహుజనులకు ఆత్మగౌరవం అనే విలువలను స్థాపించిన మహోన్నత సంస్కర్త ఫూలే నని, 1848లో సావిత్రీబాయితో కలిసి స్థాపించిన బాలికల పాఠశాల భారత చరిత్రలో తొలి విద్యా విప్లవమని, మహిళా శక్తివంతీకరణకు ఆయన వేసిన బాట నేటికీ మార్గదర్శకమని అన్నారు. 1873లో ఏర్పాటు చేసిన సత్యశోధక సమాజం ద్వారా కులవ్యవస్థలోని అన్యాయాలను ప్రశ్నించి సమానత్వాన్ని బలపరిచారని, రైతులు, కార్మికులు ఎదుర్కొన్న దోపిడీని వెలుగులోకి తెచ్చి వారి హక్కుల రక్షణకు కృషి చేశారని తెలిపారు. వితంతువుల పునర్వివాహం, బాల్యవివాహాల నిర్మూలన, శిశుహత్యల నివారణ వంటి అంశాల్లో ఉద్యమించారని అన్నారు. సమాజంలోని శుద్ర-అతిశూద్రులకు గౌరవం, హక్కులు అందించడానికి చేసిన కృషి భారత సామాజిక చరిత్రలో శాశ్వత గుర్తింపు పొందిందని, నేటి సమానత్వం, విద్య, స్త్రీ సాధికారత, సామాజిక న్యాయం వంటి అంశాలకు ఫూలే సిద్ధాంతాలు మూలస్తంభమని తెలిపారు. ఫూలే గారి ఆశయాలు సమాజాన్ని సమానత్వం వైపు నడిపే శక్తి అని ,ఆయన చూపిన దారిలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## - కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి

బచ్చన్నపేట, నవంబరు 28 ప్రభాతవార్త :

డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వంతి, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే సర్పంచి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖరారు అయిన సర్పంచ్ అభ్యర్థులు చిన్నరామచర్ల పిన్నింటి కావ్యశ్రీ బాపురెడ్డి, పడమటికేశ్వపుర్ జంగిటి సంగీత విధ్యానాద్, బండనాగారం ఇజ్జగిరి రాములు, లింగంపల్లి ఒగ్గు కవితరాజు, కట్కూర్ బల్ల రవింద్రనాథ్, విఎస్ఆర్ నగర్ గొడుగు మమత కమలకర్, నక్కవానిగూడెం కంద్రాజు రవి ఖరారయ్యారు. ఈ సందర్భంగా నక్కవానిగూడెంలో బీఆర్ఎస్ పార్టీ నుండి బొట్టు గణేష్ ఆధ్వర్యంలో 30మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థుల ఎన్నిక ఇన్చార్జిలు హరిబాబు, మసూద్, నల్లగొని బాలకిషన్ గౌడ్, మాసపేట రవీందర్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, దత్రపు నరేష్ పాల్గొన్నారు.



# అభ్యర్థుల ఎంపికలో తెగని 'పంచాయతి'!

## మందకొడిగా నామినేషన్ల ప్రక్రియ

## 15 పంచాయతీల్లో నామినేషన్లు నిల్

## రెండోరోజు సర్పంచ్‌లకు 33 దాఖలు

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

పంచాయతి ఎన్నికలకు సంబంధించి గూడూరు ఏజెన్సీ మండలంలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ మందకొడిగా కొనసాగుతోంది. రాష్ట్రంలో పంచాయతి ఎన్నికలను మూడు దశల్లో నిర్వహిస్తున్న క్రమంలో గూడూరు మండలం మొదటి దశలోనే చేర్చారు. ఇందుకు ఈనెల 27 నుండి నామినేషన్ల స్వీకరణకు శ్రీకారం చుట్టారు. మండలంలో మొత్తం 41 గ్రామపంచాయతీలు ఉండగా 41 సర్పంచ్ స్థానాలు, 354 వార్డు స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు వేయాల్సి ఉంది. నామినేషన్ల స్వీకరణ కొరకు మండలంలో 12 క్లస్టర్లు ఏర్పాటు చేసిన అధికారులు నామినేషన్ల స్వీకరణ ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన వెంటనే నోటిఫికేషన్ కూడా రావడంతో సమయాభావంకు తోడు నిబంధనల ప్రకారం అభ్యర్థులు తమ నామినేషన్లతో పాటు అందించాల్సిన పత్రాలు పొందడంలో జరగుతున్న జాప్యం కారణం ఒకటైతే గ్రామాలలో ఏ పదవికి ఎవరన్నది తేల్చుకునే విషయం పార్టీల పరంగా ఇంకా ఒక కొలిక్కి రాకపోవడం కూడా ఒక కారణంగా ఉన్న క్రమంలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ వేగం పుంజుకోలేదు. దీంతో మొదటి రోజు కొన్ని పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 27 నామినేషన్లు, వార్డు స్థానాలకు 18 నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి. రెండోరోజు శుక్రవారం కూడా దాదాపు ఇదే పరిస్థితి కొనసాగింది. పలు పంచాయతీల నుండి గురువారం సర్పంచ్ స్థానాలకు 33 ధరఖాస్తులు దాఖలు కాగా వార్డు స్థానాలకు 59 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. మండలంలోని 41 పంచాయతీల్లో 15 పంచాయతీల నుండి ఈ రెండు రోజులు సర్పంచ్‌కు, వార్డు స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాకపోవడం గమనార్హం. కొంతమంది అభ్యర్థులు ఈనెల 27, 28 తేదీలు శుభ దినాలు కాదని ఆఖరి రోజున తమ నామినేషన్లు వేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం. ఇక సర్పంచ్, వార్డు స్థానాలకు గ్రామాల్లో ఆశావహుల మధ్య ఉన్న పోటి కూడా నామినేషన్లు దాఖలు కాకపోవడానికి కారణంగా చెప్పుకుంటున్నారు. నాయకత్వ విభేధాల నేపథ్యంలో వేరు కుంపట్లు పెట్టుకుంటున్న వారు, పొత్తుల కోసం ప్రయత్నిస్తున్న వారు కొన్నిచోట్ల కొనసాగిస్తున్న మంతనాలకు ఇంకా శుభం కార్డు పడలేదని తెలుస్తున్నది. ప్రధాన రాజకీయపార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు తమ అభ్యర్థులను బరిలోకి దించే క్రమంలో అభ్యర్థుల ఖరారు వ్యవహారం జాప్యానికి దారితీస్తున్నట్లు తెలుస్తున్నది. సరైన అభ్యర్థుల కొరకు వెతుకులాడడంతో పాటు వారిని అందుకు సిద్ధం చేయడం కోసం చేస్తున్న ప్రయత్నాలు గురువారం సాయంత్రం వరకు కూడా ఇంకా ఒక కొలిక్కి రాలేదని తెలుస్తున్నది. వీటిల్లో ఏ కారణం వల్లనో కాని మండలంలోని తీగలవేణి, బొద్దుగొండ, కొల్లాపురం, మదనాపురం, దామరవంచ, మట్టెవాడ, రాములుతండా, దుబ్బగూడెం, లక్ష్మీపురం, పాటిమీదితండా, బ్రాహ్మణపల్లి, చక్రుతండా, జగన్నాయకులగూడెం, పడమటితండా, గన్యచక్రుతండా గ్రామపంచాయతీల నుండి గురువారం వరకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా గూడూరు మేజర్ పంచాయతికి శుక్రవారం సర్పంచ్‌స్థానానికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. గూడూరు మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ సతీమణి అనిత కూడా నామినేషన్ దాఖలు చేసారు. వార్డు స్థానాలకు కాంగ్రెస్, బిజెపి బలపరచిన అభ్యర్థుల నుండి 7 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణకు చివరిరోజైన శనివారం ఆయా కేంద్రాల వద్ద అభ్యర్థుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.



# పరిశోధనల్లో విద్యార్థులు రాణించాలి

## - కేయూ వీసీ ప్రొ.ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :*

డిసెంబర్‌లో జరిగే నోబెల్ ప్రైజ్‌డే ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ విద్యార్థులలో పరిశోధన, సైన్సు సబ్జెక్టుపట్ల అభిరుచి కలవడానికి నోబుల్ ప్రైజ్‌డే ఉత్సవాలు ఉపయోగపడతాయని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రో.కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ స్వర్ణోత్సవాల సందర్భంగా వచ్చే నెల డిసెంబర్ 9,10 తేదీలలో డీన్, స్టూడెంట్స్ ఎఫైర్స్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న నోబెల్ ప్రైజ్ డే సెలబ్రేషన్స్ బ్రోచర్‌ను వీసీ ఛాంబర్ లో వీసీ ప్రో.కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రో. వి.రామచంద్రం లు యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. మనోహర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.కృష్ణవేణి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో. మామిడాల ఇస్తారి, ఈ కార్యక్రమ విద్యార్థి కన్వీనర్లయిన వికాస్, శ్రేయ, హరితలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రో.కే.ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధనల్లో విద్యార్థులు రాణించాలని, సబ్జెక్ట్ పట్ల విద్యార్థులకు అభిరుచి పెంచుకోవాలని, పరిశోధనలు చేసి నోబెల్ బహుమతి పొందిన వారిని విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రో మామిడాల ఇస్తారి డీన్ స్టూడెంట్ అఫైర్స్, ప్రో మనోహర్ యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్, ప్రో కృష్ణవేణి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమ వివరాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ ఆఫీసర్లు డా.రాధిక, డా.నిరంజన్ పాల్గొన్నారు.



# యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :*

యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కళాశాల, ఎన్ఎస్ఎస్ నాలుగవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.అజ్మీరా రమేష్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో మహారక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. థలసేమియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి హాజరై, కార్యక్రమాన్ని ఉద్దేశించి రక్తదానం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావడాన్ని విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. సుంకరి జ్యోతి ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన స్వచ్ఛంద సేవకులకు, వైద్య సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వైద్య బృందం పర్యవేక్షణలో 100 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజేందర్ కట్ల, ప్రొఫెసర్ పి. వర లక్ష్మి, ప్రొఫెసర్ పి. అమరవేణి, యుపీ.జి.సి.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.నర్సింహాచారి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ఎం రెహమాన్, డా. బి.ప్రసాద్, డా.ఎస్.స్వామి, కామర్స్ డిపార్ట్ మెంట్ డా.ఏ.సురేష్, డా. కె.సోమశేఖర్, డా.జి.గిరి ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.







# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

*కేసముద్రం, నవంబర్ 28 ప్రభాత వా*

క్తేసముద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పూలే



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగారైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మార్తినేని పాపారావు మాట్లాడుతూ భారత సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం విద్య మహిళా సాధికారత అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన సామాజిక సంస్కరణలకు నాందికర్త బడుగు బహుజనోద్ధారకుడు మహాత్మ జ్యోతిబాపూలే గారి ఆదర్శాలను ఆశయాలను నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కేసముద్రం మండల అధ్యక్ష కార్యదర్శులు నీరు జలంధర్, బొబ్బల యాకోబ్ రెడ్డి, భూమాటి పురుషోత్తం రావు, కల్పల ప్రణయ్ పాల్గొన్నారు.

# సర్పంచ్ రేసులో యువ జర్నలిస్ట్

*రఘునాథపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీ ఎన్నికల నగర మోగడంతో సర్పంచ్ ఎన్నికల్లో యువ జర్నలిస్ట్ జ్యోతికిషోర్ పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శ్రమిస్తున్నాడు. మండలంలోని నిడిగొండ గ్రామానికి విద్యావంతుడు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన జ్యోతి కిషోర్ తెలంగాణ ఉద్యమ గీతాలు పాటలు పాడి ప్రజలు, విద్యార్థులను చైతన్య పరిచారు. ఆనాటి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడంతో కాలేజీ యాజమాన్యం ఏడాదిపాటు డీటెండ్ చేసిన సంగతి విధితమే. అదరకుండా, బెదరకుండా ఎంటెక్ చదివి. ప్రముఖ దినపత్రికలో జర్నలిస్ట్‌గా రాణిస్తు ఉన్నత విద్యావంతుడు కావడం, జర్నలిస్ట్‌గా ప్రజలపక్షాన నిలబడి అనేక సమస్యలు వెలికితీస్తు సామాజిక స్పృహ, సేవా గుణం కల్గిన కిషోర్‌ను పోటీ చేయాలని నిడిగొండ గ్రామస్తులు ప్రతిపాదించారు. పోటీ చేయాలని అనేక మంది పెద్దలు, యువత కోరడతో. స్వతంత్ర అభ్యర్థిగా ప్యానెల్ ఏర్పాటు చేసుకుని పోటీ చేస్తున్నట్లు కిషోర్ ప్రకటించారు. సేవ చేయాలనే లక్ష్యంతో వస్తున్న తనను గ్రామస్తులు తమ బిడ్డలా ఆదరించాలని.. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యావంతుడు, జర్నలిస్ట్, సామాజిక స్పృహ కలిగిన కిషోర్ ప్యానెల్ కు బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. మరికొన్ని పార్టీలు కిషోర్ ప్యానెల్ కు మద్దతు ఇచ్చేందుకు చర్చలు జరుపుతున్నాయి.



# ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలుకావాలి

**- జిల్లా ఎన్నికల పరిశీలకులు రవికిరణ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రామపంచాయతీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్ నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్‌కు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అదనపు కలెక్టర్‌తో కలిసి మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు ఉండాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు, రవి కిరణ్ ఐఎఫ్ ఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రవి కిరణ్, ఎన్నికల పరిశీలకులు, కమిషనర్, ఈ ఎస్‌డి విచ్చేసి కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, నోడల్ అధికారులతో సమావేశమయ్యారు.



ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో మూడు దశల్లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు, బ్యాలెట్ బాక్సు, రవాణా, జోన్లు, రూట్, అన్ని అంశాల్లో పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికలు పూర్తిస్థాయి పారదర్శకతతో జరగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా పాటించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతీ ఒక్కరు శిక్షణ పూర్తి చేసుకొని ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ లో ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకువాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ మాధురి షా, ఇంచార్జి డీపీవో, డిఆర్డీఓ వసంత, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్స్, మెటీరియల్, ట్రాన్స్పోర్ట్, తదితర అంశాల నోడల్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం రఘునాథపల్లి, నీడిగొండ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ తో కలిసి అబ్జార్వర్ సందర్శించి నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా సజావుగా నిర్వహించాలన్నారు. ఆయా పంచాయతీల కు ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారం సంబంధిత వర్గాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచు, వార్డు సభ్యులు పదవులకు పోటీ చేయు అభ్యర్థులు తమ దరఖాస్తుకు జతపరచాల్సిన వయసు, కుల, ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు.

## విద్యతోనే సాధికారత సాధ్యం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :**

విద్య తోనే సాధికారత సాధ్యం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు,"మహాత్మా జ్యోతి రావు పులే 135 వ వర్ధంతి" సందర్భంగా విశ్వవిద్యాలయ బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ సారథ్యం లో, దూర విద్య ప్రాంగణం లో నిర్వహించిన కార్యక్రమం లో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు, మహిళా అభివృద్ధి, అణగారిన ప్రజల అభివృద్ధికి పులే కృషి చేసారు అన్నారు, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని కృషిచేయాలి అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో పాటు దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి. సురేష్ లాల్, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు తో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**-కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులకు తెలిపారు. శుక్రవారం జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొతో కలసి ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహిస్తున్నామని, మొదటి విడుతలో గూడూరు, ఇనుగుర్తి, కేసముద్రం, మహబూబాబాద్, నెల్లికుదురు మండలాల్లో ఈ నెల 27నుండి నామినేషన్‌లు స్వీకరిస్తున్నామని డిసెంబర్ 11న ఉదయం పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. 4932బ్యాలెట్ బాక్స్‌లు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ మెటీరియల్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఎన్నికల నిర్వహణకు 1818పిఓలు, 2580ఓపిఓలను నియమించినట్లు తెలిపారు. ఐదువేల జనాభాకు పైగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి 2.50లక్షల వరకు, వార్డు సభ్యులు రూ.50వేల వరకు, 5వేలకు లొబడి ఉన్న జనాభా కలిగిన గ్రామాల్లో సర్పంచ్ ఒక లక్ష 50వేలు, వార్డు సభ్యులు 30వేల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా సరిహద్దుల్లో 24ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, జిల్లా సరిహద్దుల్లో 7ఎస్‌ఎస్‌టి బృందాలను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల అభ్యర్థులకు, ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే జిల్లాకేంద్రంలో హెల్ప్‌లైన్ డెస్క్‌లను ఏర్పాటు చేశామని వీటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, నోడల్ అధికారులు పురుషోత్తం, హరిప్రసాద్, శ్రీనివాస్, గణేష్, దక్షిణమూర్తి, హనుమానాయక్, స్వరూప, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ ప్రక్రియ సజావుగాకొనసాగాలి

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**రేగొండ నవంబర్ 28 ప్రభాతవార్త :**

అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం మండలంలోని రేగొండ, గూడేపల్లి గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు చర్యలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అభ్యర్థులకు అవకాశాలను కల్పించాలని, అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద శాంతి యుత



వాతావరణం ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణం స్పందిస్తూ సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదటి విడత నామినేషన్లకు 29వ తేదీ చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ పత్రాలు కొరత రాకుండా అందుబాటులో ఉంచాలని అన్నారు. నామినేషన్లు వెంటనే స్కాన్ చేసి ఎన్నికల సంఘానికి పంపించేందుకు జి.పి.ఓ లను అదనపు సిబ్బందిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ పత్రాలపై క్రమ సంఖ్య, తేదీ, సమయం వ్రాయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధ్రువపత్రాలతో నామినేషన్ కేంద్రాలను సంప్రదించాలని, సహాయతకు హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని స్పష్టం చేశారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాల నమోదుకు ప్రత్యేక బ్యాంక్ ప్రారంభించాలని లావా దేవీలు కచ్చితంగా బ్యాంకు ఖాతా నుండి జరపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారులు రవికుమార్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, నవంబరు 28 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. రోడ్ ప్రమాదాల నివారణకు వివిధ శాఖల అధికారులు తీసుకోవాలిసిన చర్యలపైన సంబంధిత అధికారులతో కలెక్టర్ శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు పోలీసు, రవాణా, జాతీయ రహదారుల శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. చాగల్ నుండి నిడిగొండ కి వెళ్ళేటప్పుడు తీసుకునే యు టర్న్ వద్ద లైటింగ్, హెచ్చరిక బోర్డులు, ఎన్‌హెచ్ రోడ్ మధ్యలోగల



డివైడర్‌లలో లైటింగ్ అలాగే ఆర్ అండ్ బి అధికారులతో ఇన్స్పెక్షన్ చేసి యశ్వంత్ పూర్ జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్‌ని పెంచాలని, లైటింగ్ లేని చోట వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలని, ఎన్‌హెచ్ 163 మీద ఆర్‌టీసీ వారు ప్రయాణికులు దిగేందుకు గాని, ఎక్కడానికి గాని బస్సులు ఆపకూడదని కలెక్టర్ ఈ సందర్భంగా వివిధ శాఖల వారికి పలు ఆదేశాలు జారీ చేసారు. రోడ్డు ప్రమాదాలు జరిగే వివిధ ప్రాంతాలలో ఏమేమి చేయాలో కలెక్టర్ క్షుణ్ణంగా చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. మళ్ళీ నిర్వహించే సమావేశం నాటికి వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖ తరపున ఎలాంటి చర్యలు తీసుకున్నారో పూర్తి వివరాలతో నివేదికలను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్ అండ్ బి, ఎక్సైజ్,నేషనల్ హైవే, మున్సిపల్, ఆర్టీసీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత హోమియో వైద్య యోగా శిబిరము

నవంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



హనుమకొండ టీచర్స్ కాలనీ ఫేస్ 1వడ్డేపల్లి లో గవర్నమెంట్ ఆయుష్ డిపార్ట్మెంట్ హనుమకొండ ఆర్ డి డి ప్రమీల దేవి ఆదేశాల మేరకు ఉచిత హోమియో వైద్య యోగ శిబిరము హన్మకొండ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాను కుమార్ గవర్నమెంట్ ఆఫ్ హోమియో డిస్పెన్సరీ వడ్డేపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రజిత యోగ ఇన్స్పెక్టర్ రాము లత ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలని వాసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత హోమియోపతి మందులను పంపిణీ చేశారు. అలాగే యోగ ప్రాముఖ్యత పై ఉచిత అవగాహన కార్యక్రమం నిర్వహించి యోగ ధైనందిన జీవితంలో అభ్యసనం గూర్చిన శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి డాక్టర్ మల్లిక డాక్టర్ పుల్లయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేసిన,ఎం.వి.సమత రాజ్.

నవంబర్28(ప్రభాతవార్త)కాజిపేట్మండల్



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మాజీ రాష్ట్ర మహిళాకాంగ్రెస్, ఉపాధ్యక్షు రాలు, ఎం.వి.సమత రాజ్. హనుమకొండ డిసిసి అధ్యక్షులుగా, నియమితులైన, ఇనిగాల. వెంకట్ రామ్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన,ఎం.వి.సమత రాజ్.

నవంబర్28(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్



మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భ ంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మాజీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, ఎం.వి.సమత రాజ్. తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 28** నకిరేకల్ నర్రా రాఘవరెడ్డి భవనంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి నిత్యం ప్రజల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న వారికి మద్దతుగా నిలుస్తూ, సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని .సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు . పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న వారికి ప్రజలు మద్దతిచ్చి గెలిపించాలని అన్నారు. ధన బలము కన్నా ప్రజాబలమే ముఖ్యమని ప్రజా పక్షాన నిలబడే వారిని గెలిపించాలని ఆయన అన్నారు అభివృద్ధి సంక్షేమం కోరే ప్రజా ప్రతినిధులలో అభివృద్ధి ప్రజా సంక్షేమ కోసం పోరాడే వారు కమ్యూనిస్టు కార్యకర్తలను ఎన్నుకొని ఆ గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు ఎన్నికలలో ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా మంచి అభ్యర్థులను



ప్రజల కోసం పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ..జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల ,మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు మరియు మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్ సా కుంట్ల నరసింహ చిన్నబోయిన నాగమణి అక్కెనపల్లి సైదులు ఒంటెపాక కృష్ణ కొప్పుల అంజయ్య లక్ష్మీ నరసయ్య జిల్లా ఉపేందర్ పాలడుగు పరమేష్ బండమీది ఎల్లయ్య వెంకట రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అండాలమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించిన పందల వసంత సైదులు

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 28



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గ లఒం నమశ్శివాయ శ్రీ మాత్రే నమః సహస్రదుర్గ మన అమ్మ మనసారే మనసారా ఒడి బియ్యం కార్యక్రమం పందల వసంత సైదులు కనకదుర్గ ఆలయం నుండి. వేణుగోపాలస్వామి ఆలయం ఆండాలమ్మ వారికి ఒడి బియ్యంతో పాటు పూలు పండ్లు గాజులు పసుపు కుంకుమలతో ఘనంగా సమర్పించడం జరిగింది. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రతి నెల కూడా ఒడిబియ్యం సమర్పించడం జరుగుతుంది తదుపరి అర్చనలతో భజనలతో పూజ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా జరిగినాయి తదుపరి తీర్థ ప్రసాదాల వితర గౌరవ సలహాదారు. బ్రహ్మదేవర పద్మ. అధ్యక్షురాలు రావిరాల కవిత. కార్యదర్శి చెల్ల రమ. కోశాధికారి మూడుదుడ్ల వెంకటలక్ష్మి. గర్రె ఝాన్సీ. మరియు కమిటీ సభ్యులు కాసర్ల లక్ష్మి కొండ సుజాత, మిరియాల రజిత, సూదిని మాలతి, సూదిని విజయ. గంధమల్ల నాగలక్ష్మి, అలువాల ధనమ్మ, పొనుగోటి లక్ష్మి, మిర్యాల ప్రభ. తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 28



స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో భాగంగా శుక్రవారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో మొదటి విడత ఎలక్షన్లకు గాని సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్ల పర్వం కొనసాగుతూ ఉంది. మూడు రోజుల నామినేషన్ల పర్వంలో భాగంగా నేడు రెండో రోజు మండలంలోని 29 గ్రామపంచాయతీలలో సర్పంచ్ పదవికి 41 నామినేషన్లు వార్డు సభ్యులుగా 105 నామినేషన్లు దాఖలు అయినట్లు స్థానిక ఎంపీడీవో ఉమేష్



తెలిపారు. రెండు రోజులకి కలిపి 88 మంది సర్పంచ్ అభ్యర్థులుగా 148 మంది వార్డు సభ్యులుగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలు దాఖలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగేందుకు స్థానిక ఎస్సై డీ క్రాంతి కుమార్ మరియు పోలీసు సిబ్బంది పూర్తి సహకారం అందిస్తున్నారని తాసిల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను శుక్రవారం ఆయన స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎన్నికల అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ను వీడుతున్న నాయకులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 28



కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అటువంటి అభివృద్ధి గ్రామ స్థాయిలలో కూడా అమలు కావాలని ఆకాంక్షతోనే భారతీయ జనతా పార్టీలోకి వివిధ పార్టీల నాయకులు చేరుతున్నారని భాజపా నాయకులు అన్నారు. మండలంలోని అమ్మనబోలు గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండెల లింగయ్య బిజెపిలో చేరారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయనను పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పూలే కు ఘన నివాళులు

చిట్యాల, నవంబర్ 28, ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించు కున్నారు. కనకదుర్గ సెంటర్ లోగల పూలే విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, బూరుగు కృష్ణయ్య, ఏర్పుల పరమేష్, కోనేటి కృష్ణ, సిలివేరు శేఖర్, రెముడాల లింగస్వామి, గంటా శ్రీనివాసరెడ్డి, జంపాల వెంకన్న, బెల్లి సత్తయ్య తదితరులున్నారు.